RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:81 MONDAY ,AUGUST 31,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :81 సోమవారం, ఆగష్టు 31, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI







## ఉజ్బెకిస్తాన్‌లో ప్రధాని మోదీకి అపూర్వ స్వాగతం

- 'ఓలియ్ దరాజలీ దోస్తిలిక్' అవార్డును ప్రదానం చేసిన అధ్యక్షుడు మిర్జియోయెవ్
- 30కి పైగా అంతర్జాతీయ అవార్డులు అందుకున్న భారత నేతగా మోదీ రికార్డు
- తాష్కెంట్‌లో ఇరు దేశాల మధ్య ప్రతినిధుల స్థాయి చర్చలు
- ఉజ్బెకిస్థాన్‌లో ప్రత్యేక యోగా సెషన్‌ను వీక్షించిన ప్రధాని

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉజ్బెకిస్తాన్ పర్యటనకు అపూర్వ స్వాగతం లభించింది. భారత్‌కు ఉజ్బెకిస్తాన్ వ్యూహాత్మకంగా ఎందుకు కీలకమో ఈ ఆర్టికల్ వివరిస్తుంది. యురేనియం, బంగారం, సహజ వాయువు వంటి అపారమైన ఖనిజ, ఇంధన సంపదతో ఉజ్బెకిస్తాన్, భారతదేశ శక్తి భద్రత, మిగతా2లో

# ఇరాన్‌తో యుద్ధానికి వెనక్కి తగ్గిన ట్రంప్..



### అసలు కారణం ఇదేనా..?

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఇరాన్‌తో సుదీర్ఘంగా సాగిన యుద్ధం అమెరికా సైనిక సామర్థ్యంపై కొత్త ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సైనిక వ్యవస్థగా భావించే అమెరికా వద్ద కీలకమైన ఎయిర్ డిఫెన్స్ ఇంటర్‌సెప్టర్ క్షిపణుల నిల్వలు గణనీయంగా తగ్గినట్లు తాజాగా వెలువడిన నివేదికలు చెబుతున్నాయి.

ముఖ్యంగా Patriot, THAAD, ATACMS వంటి వ్యవస్థల పై ఒత్తిడి పెరిగినట్లు సమాచారం.. ఇరాన్‌తో సుదీర్ఘంగా సాగిన యుద్ధం అమెరికా సైనిక సామర్థ్యంపై కొత్త ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రపంచంలోనే అత్యంత శక్తి వంతమైన సైనిక వ్యవస్థగా భావించే అమెరికా వద్ద కీలకమైన ఎయిర్ డిఫెన్స్ ఇంటర్‌సెప్టర్ క్షిపణుల నిల్వలు గణనీయంగా తగ్గినట్లు తాజాగా వెలువడిన నివేదికలు చెబుతున్నాయి. ముఖ్యంగా Patriot, THAAD, ATACMS వంటి వ్యవస్థల పై ఒత్తిడి పెరిగినట్లు సమాచారం.వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం, ఇరాన్‌పై మరింత పెద్ద స్థాయి దాడికి అమెరికా సిద్ధమైన సమయంలో.. యుద్ధాన్ని పొడిగించడం వల్ల తలెత్తే ఆయుధ కొరతపై అమెరికా అధికారు లు ఆందోళన మిగతా2లో



## 15,000 అడుగుల ఎత్తులో వింత ప్రపంచం..

**ఆక్సిజన్ తక్కువ.. గడ్డకట్టే చలిలో భారత్‌లోని ఎత్తైన ఊరు..!**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** భూమిపై అచ్చం అంగారక గ్రహంలా కనిపించే ప్రదేశం గురించి మీరు ఎప్పుడైనా విన్నారా? అక్కడ, తక్కువ ఆక్సిజన్ స్థాయిలు, గడ్డకట్టే చలి, కఠినమైన పరిస్థితులు ఉన్నప్పటికీ, ప్రజలు ఒక ప్రత్యేకమైన, సంతోషకరమైన జీవితాన్ని గడుపుతారు? ఆకాశానికి అత్యంత సమీపంలో ఉన్న భారతదేశపు గ్రామం కథ నిజంగా ఒళ్లు గగుర్పొడిచేలా ఉంటుంది. సముద్ర మట్టానికి సుమారు 15,000 అడుగుల ఎత్తులో ఉన్న దీనిని, భారతదేశంలోనే అత్యంత ఎత్తైన గ్రామంగా, ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన గ్రామాలలో ఒకటిగా పరిగణిస్తారు. ఇక్కడ జీవితం అంత సులభం కాదు. ఆక్సిజన్ కొరత ఉంటుంది. చెట్లు అసలు ఉండవు, చలి ఎముకలను కొరికేంత మిగతా2లో

## రాజన్న సిరిసిల్ల రైలు కూతతో తీరిన దశాబ్దాల కల
## పురోగతికి సరికొత్త చిరునామా.!

**తెలంగాణ పత్రిక హైదరాబాద్ ప్రతినిధి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా చరిత్రలో సువర్ణాధ్యాయం ఆవిష్కృతమైంది. మనోహరాబాద్ – కొత్తపల్లి నూతన రైల్వే లైను నిర్మాణంలో భాగంగా తంగళ్లపల్లి మండలం బస్వాపూర్ వరకు నిర్వహించిన రైలు ట్రయల్ రన్ సంపూర్ణంగా విజయవంతమైంది. దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ తమ నేలపై తొలిసారిగా వినిపించిన రైలు కూతతో నియోజకవర్గ ప్రజలు పండుగ వాతావరణాన్ని జరుపుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే నమూనా అభివృద్ధిని సాధించిన సిరిసిల్లను, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికత మరియు స్థానిక శాసనసభ్యులు కె.టి.రామారావు (కేటీఆర్) కార్యదక్షత మరింత ముందుకు తీసుకెళ్లాయని ప్రజలు కొనియాడుతున్నారు. అభివృద్ధి ప్రస్థానంలో మిగతా2లో

## ఉద్యోగాల పేరుతో కోట్లు వసూళ్లు..

**భద్రాచలం ఎమ్మెల్యే PAపై కేసు నమోదు**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** భద్రాచలం ఎమ్మెల్యే పీఏ కళ్యాణ్ కుమార్‌పై ఉద్యోగాల పేరుతో కోట్ల రూపాయల మోసం కేసు నమోదైంది. బాధితుల నుండి 5 నుండి 20 లక్షల వరకు వసూలు చేసి, నకిలీ అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చి పరారయ్యాడు. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రజలను మోసం చేసిన పీఏ కోసం గాలింపు ముమ్మరం చేశారుభద్రాచలం నియోజకవర్గంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు (పీఏ)పై ఉద్యోగాల పేరుతో మోసానికి పాల్పడ్డారనే ఆరోపణలతో కేసు నమోదైంది. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు పీఏగా పనిచేస్తున్న కళ్యాణ్ కుమార్‌పై భద్రాచలం మిగతా2లో



## బాస్ కాదు అంతకు మించి

**ఉద్యోగుల ప్రమోషన్లపై AI దే నిర్ణయం..!**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కొత్త ప్రయోగం ఉద్యోగుల కు ప్రమోషన్ ఇవ్వాలంటే సాధారణంగా మేనేజర్లు, బాస్‌లు వారి పనితీరును రివ్యూ చేసి నిర్ణయం తీసుకు ంటారు. కానీ ఓ బిలియనీర్ కంపెనీలో మాత్రం ప్రమో షన్ నిర్ణయాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను ఉపయో గిస్తున్నారు. ఉద్యోగుల పనితీరు, సహోద్యోగుల ఫీడ్‌బ్యాక్, నాయకత్వ మిగతా2లో

## యూనిఫామ్‌లో ఉంటే DGP.. బ్యాట్ పడితే MSD..
## సెంచరీతో సత్తా చాటిన సీవీ ఆనంద్



**తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ క్రికెట్‌లో అదరగొట్టారు..**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సికింద్రాబాద్ క్లబ్ తరఫున సి-డివిజన్ వన్డే లీగ్‌లో ఆడిన ఆయన 82 బంతుల్లో 126 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. 21 ఫోర్లు, 5 సిక్సర్లతో చెలరేగారు. బౌలింగ్‌లోనూ రాణించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారుతెలంగాణ డీజీపీ సీవీ మిగతా2లో

## హైదరాబాద్‌కు మరో భారీ క్రికెట్ స్టేడియం

- 100 ఎకరాల్లో ప్రపంచంలోనే అతి పెద్దదిగా..
- పడమందిముచ్చెర్ల సమీపంలో ప్రతిపాదిత నిర్మాణం
- డిసెంబర్‌లో శంకుస్థాపనకు అవకాశం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో భారీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. సుమారు 100 ఎకరాల్లో 1.32 లక్షలకుపైగా సీట్ల సామర్థ్యంతో స్టేడియం నిర్మించాలని ప్రతిపాదించారు. ముచ్చెర్ల సమీపంలో ఏర్పాటు చేయనున్న ఈ ప్రాజెక్టుకు మిగతా2లో






## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి.. అసలు విషయం చెప్పిన మహేశ్ గౌడ్

- రాజకీయ సమీకరణాల వల్లే పదవి ఇవ్వడంలో ఆలస్యం జరిగిందని వెల్లడి
- సెప్టెంబర్ నాటికి పార్టీలోని అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని ధీమా
- అసంతృప్తులు, నామినేటెడ్ పదవుల భర్తీపై వచ్చే నెలలో స్పష్టత
- కాంగ్రెస్ ఒక మహాసముద్రమని, అభిప్రాయాలు చెప్పే స్వేచ్ఛ ఉంటుందని వ్యాఖ్య

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ కాంగ్రెస్‌లో నెలకొన్న అంతర్గత పరిణామాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మును గోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చింది నిజమేనని ఆయన అంగీకరించారు. అదే సమయంలో, పార్టీలో నెలకొన్న చిన్న చిన్న అసంతృప్తులు, నామినేటెడ్ మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## ఉజ్బెకిస్తాన్‌లో ప్రధాని మోదీకి అపూర్వ స్వాగతం..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉజ్బెకిస్తాన్ పర్యటనకు అపూర్వ స్వాగతం లభించింది. భారత్‌కు ఉజ్బెకిస్తాన్ వ్యూహాత్మకంగా ఎందుకు కీలకమో ఈ ఆర్టికల్ వివరిస్తుంది. యురేనియం, బంగారం, సహజ వాయువు వంటి అపారమైన ఖనిజ, ఇంధన సంపదతో ఉజ్బెకిస్తాన్, భారతదేశ శక్తి భద్రత, కీలక ఖనిజాల అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది ద్వైపాక్షిక సంబంధాలను, వాణిజ్యాన్ని బలోపేతం చేయనుంది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాలుగు రోజుల మధ్య ఆసియా పర్యటనలో భాగంగా ఉజ్బెకిస్తాన్, కిర్గిజ్‌స్థాన్‌లలో పర్యటిస్తున్నారు. పర్యటనలో తొలి దశగా శనివారం (ఆగస్టు 29) తాష్కెంట్ చేరుకున్న మోదీకి ఉజ్బెక్ అధ్యక్షుడు షవ్‌కత్ మిర్జియోయెవ్ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రతినిధి బృంద స్థాయి చర్చలు జరగాయి. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇంధనం, డిజిటల్ కనెక్టివిటీ, విద్యతో పాటు కీలక ఖనిజ వనరులపై చర్చలు జరుపుతారు. తాష్కెంట్‌లోని భారతీయ సమాజం ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలికింది. భారతీయుల ప్రదర్శించిన కథక్, అండిజాన్ పోల్కా నృత్యాలతో పాటు ఉజ్బెక్ చిన్నారులు భారతీయ గీతానికి చేసిన నృత్యాన్ని మోదీ వీక్షించారు. తబలాతో పాటు సాంప్రదాయ ఉజ్బెక్ వాయిద్యాలైన డోయిరా, చాంగ్‌ల ఆకర్షణీయమైన సమ్మేళనాన్ని కూడా వీక్షించారు. అనంతరం అధ్యక్షుడు మిర్జియోయెవ్‌తో కలిసి యాంగీ ఉజ్బెకిస్తాన్ స్మారక చిహ్నం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఈ పర్యటన సందర్భంగా, ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ప్రధాని మోదీ, అధ్యక్షుడు షవ్‌కత్ మీర్జియోయెవ్‌తో ప్రతినిధి బృంద స్థాయి చర్చలు జరపనున్నారు. తాష్కెంట్ విమానాశ్రయంలో ప్రధాని మోదీకి అధ్యక్షుడు మీర్జియోయెవ్ స్వాగతం పలికారు. ప్రధాని మోదీ ఉజ్బెకిస్తాన్‌లో పర్యటించడం ఇది నాలుగోసారి.

## ఉద్యోగాల పేరుతో కోట్లు వసూళ్లు..

ప్రజలను మోసం చేసిన పీఏ కోసం గాలింపు ముమ్మరం చేశారు భద్రాచలం నియోజకవర్గంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు పై ఉద్యోగాల పేరుతో మోసానికి పాల్పడ్డారనే ఆరోపణలతో కేసు నమోదైంది. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ్రాూగా పనిచేస్తున్న కళ్యాణ్ కుమార్ పై భద్రాచలం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి పలువురి నుంచి భారీగా డబ్బులు వసూలు చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. భద్రాచలం అంబా సత్రంకు చెందిన రాయల శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం. బాధితుల ఆరోపణల ప్రకారం.. ఒక్కొక్కరి నుంచి సుమారు రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు డబ్బులు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి డబ్బులు తీసుకున్న అనంతరం కొందరికి నకిలీ అపాయింట్‌మెంట్ ఆర్డర్లు కూడా ఇచ్చినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. కొంతమంది బాధితులకు అనుమానం రావడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. డబ్బులు చెల్లించిన తర్వాత ఉద్యోగం రాకపోవడంతో కళ్యాణ్ కుమార్‌ను బాధితులు సంప్రదించేందుకు ప్రయత్నించినప్పటికీ.. ఆయన ఫోన్ స్విచ్ ఆఫ్ చేసినట్లు ఆరోపిస్తున్నారు. గత మూడు రోజులుగా ఆయన అందుబాటులో లేరని, పరారీలో ఉన్నట్లు బాధితులు చెబుతున్నారు. ఈ వ్యవహారంలో భద్రాచలం ప్రాంతంతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన బాధితులు కూడా ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. తమకు ఉద్యోగం వస్తుందనే నమ్మకంతో లక్షల రూపాయలు ఇచ్చామని, ఇప్పుడు డబ్బులు పోయి ఉద్యోగం కూడా రాక తీవ్రంగా నష్టపోయామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు కేసు నమోదు చేసిన భద్రాచలం పోలీసులు కళ్యాణ్ కుమార్ ఆచూకీ కోసం దర్యాప్తు ముమ్మరం చేశారు. ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తులను విచారిస్తూ వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో ఎంతమంది బాధితులు ఉన్నారు? ఎంత మొత్తంలో డబ్బులు వసూలు చేశారు? నకిలీ అపాయింట్‌మెంట్ ఆర్డర్ల వ్యవహారంలో మరెవరైనా ఉన్నారా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై కళ్యాణ్ కుమార్ లేదా ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు తరఫున అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది. పోలీసుల దర్యాప్తు పూర్తయిన తర్వాతే ఆరోపణలకు సంబంధించిన పూర్తి వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## రాజన్న సిరిసిల్ల రైలు కూతతో తీరిన దశాబ్దాల కల - పురోగతికి సరికొత్త చిరునామా.!

అభివృద్ధి ప్రస్థానంలో ముఖ్య ఘట్టాలు:

రవాణా సౌకర్యం:

బస్వాపూర్ వరకు చేరిన ఈ రైలు మార్గం త్వరలోనే సిరిసిల్ల పట్టణానికి అనుసంధానమవనుంది. దీనివల్ల సాధారణ ప్రయాణికులతో పాటు వేముల వాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి భక్తులకు ప్రయాణ కష్టాలు శాశ్వతంగా తీరనున్నాయి.

జౌళి రంగానికి ఊతం:

సిరిసిల్ల చేనేత, పవర్‌లూమ్ ఉత్పత్తుల రవాణా వ్యయం తగ్గి, దేశంలోని వివిధ ప్రాంతాలకు ఉత్పత్తులను పంపడానికి ఈ రైలు మార్గం వ్యాపార వేత్తలకు, నేతన్నలకు ఎంతో మేలు చేయనుంది.

విద్యా, వైద్య రంగాలు:

గత కొన్నేళ్లలో రాజన్న సిరిసిల్ల ప్రత్యేక జిల్లాగా మారడమే కాకుండా వైద్య కళాశాల, వ్యవసాయ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలలు మరియు అధునాతన రహదారుల నిర్మాణాలు పూర్తయ్యాయి. శాసనసభ్యులు కేటీఆర్ నిరంతర పర్యవేక్షణ, భూసేకరణ పనుల వేగవంతం మరియు కేంద్రంతో జరిపిన సంప్రదింపుల వల్లే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి.. అసలు విషయం చెప్పిన మహేశ్ గౌడ్

అదే సమయంలో, పార్టీలో నెలకొన్న చిన్న చిన్న అసంతృప్తులు, నామినేటెడ్ పదవుల భర్తీ వంటి అంశాలన్నీ సెప్టెంబర్ నాటికి కొలిక్కి వస్తాయని స్పష్టం చేశారు. పార్టీలోని నాయకుల అసంతృప్తిపై మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. "కాంగ్రెస్ పార్టీ ఒక మహాసముద్రం లాంటిది. ఇక్కడ నాయకులకు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే అవకాశం ఉంటుంది. అయితే, అదే సమయంలో పార్టీ క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యం" అని పేర్కొన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చామని, అయితే కొన్ని రాజకీయ సమీకరణాల కారణంగా ఆలస్యం జరిగిందని వివరించారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు ఓపిక చాలా అవసరమని ఆయన సూచించారు. మంత్రులు కొండా సురేఖ, చిన్నారెడ్డి వంటి నేతల విషయంలో నెలకొన్న వివాదాలపై అడిగినప్పుడు, ఆ అంశాలను పార్టీ అధిష్ఠానం చూసుకుంటోందని మహేశ్ గౌడ్ తెలిపారు. పార్టీలో ఏవైనా భేదాభిప్రాయాలు ఉంటే వాటిని కూర్చొని మాట్లాడుకుని పరిష్కరించుకుంటామని, సమన్వయంతో ముందుకు సాగుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సెప్టెంబర్ నెలలో పార్టీలోని సమస్యలన్నీ పూర్తిగా పరిష్కారమవుతాయని, నాయకుల అసంతృప్తి తొలగిపోతుందని, నామినేటెడ్ పదవుల భర్తీ కూడా పూర్తవుతుందని ఆయన స్పష్టం చేశారు. మహేశ్ గౌడ్ చేసిన ఈ వ్యాఖ్యలతో తెలంగాణ రాజకీయాల్లో మరోసారి మంత్రివర్గ విస్తరణపై చర్చ ఊపందుకుంది. సెప్టెంబర్‌లో జరగబోయే కేబినెట్ విస్తరణలో రాజగోపాల్ రెడ్డికి బెర్త్ ఖాయమనే ఊహాగానాలు బలపడ్డాయి.

# ఇరాన్‌తో యుద్ధానికి వెనక్కి తగ్గిన ట్రంప్..

ఇరాన్‌తో సుదీర్ఘంగా సాగిన యుద్ధం అమెరికా సైనిక సామర్థ్యంపై కొత్త ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సైనిక వ్యవస్థగా భావించే అమెరికా వద్ద కీలకమైన ఎయిర్ డిఫెన్స్ ఇంటర్‌సెప్టర్ క్షిపణుల నిల్వలు గణనీయంగా తగ్గినట్లు తాజాగా వెలువడిన నివేదికలు చెబుతున్నాయి. ముఖ్యంగా Patriot, THAAD, ATACMS వంటి వ్యవస్థలపై ఒత్తిడి పెరిగినట్లు సమాచారం. వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం, ఇరాన్‌పై మరింత పెద్ద స్థాయి దాడికి అమెరికా సిద్ధమైన సమయంలో.. యుద్ధాన్ని పొడిగించడం వల్ల తలెత్తే ఆయుధ కొరతపై అమెరికా అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. దౌత్య చర్చలకు అవకాశం ఇవ్వడంతో పాటు, తగ్గిపోతున్న ఎయిర్ డిఫెన్స్ నిల్వల ప్రభావాన్ని కూడా అమెరికా నిర్ణయాధికారులు పరిగణనలోకి తీసుకున్నట్లు నివేదిక పేర్కొంది. ఇదే సమయంలో అమెరికా ఆయుధ నిల్వలపై ఆందోళనలు మరింత తీవ్రమయ్యాయి. తాజా విశ్లేషణల ప్రకారం, ఇరాన్ దాడులను అడ్డుకునేందుకు పెద్ద సంఖ్యలో ఇంటర్‌సెప్టర్ క్షిపణులను వినియోగించడంతో యూరప్‌లోని అమెరికా రక్షణ సామర్థ్యంపై ప్రభావం పడింది. ్రాఫ్తీఅశ్ నిల్వలు 1,000 కంటే దిగువకు, ఎూ్రాణ నిల్వలు సుమారు 250కు చేరినట్లు జూ×ూ అంచనా వేసింది. అమెరికా యూరప్‌లోని కొన్ని రక్షణ వ్యవస్థలను మధ్యప్రాచ్యానికి తరలించడం వల్ల భవిష్యత్తులో రష్యా లేదా చైనా వంటి ప్రత్యర్థులతో సంక్షోభం తలెత్తితే ఒకేసారి పలు ప్రాంతాలను రక్షించడం క్లిష్టమవుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయితే అమెరికా రక్షణ శాఖ మాత్రం దేశం వద్ద ఆయుధాలు పూర్తిగా అయిపోయాయన్న వాదనలను ఖండిస్తోంది. ఇదే సమయంలో తైవాన్ భద్రతపైనా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇరాన్ యుద్ధం కారణంగా అమెరికా ఆయుధ నిల్వలపై ఏర్పడిన ఒత్తిడి, చైనా-తైవాన్ సంక్షోభం వంటి పరిస్థితుల్లో అమెరికా తక్షణ స్పందన సామర్థ్యాన్ని ప్రభావితం చేయవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే అమెరికా తన సైనిక బలాన్ని ప్రదర్శించే ప్రయత్నాలను కొనసాగిస్తోంది. 'ఖీతీవవసఖీఎ జుsన్త్రవ' పేరిట అమెరికా, జపాన్, దక్షిణ కొరియా సెప్టెంబర్ 7 నుంచి 11 వరకు జెజు ద్వీపానికి తూర్పు, దక్షిణ ప్రాంతాల్లో సంయుక్త సైనిక విన్యాసం నిర్వహించనున్నాయి. ఉత్తర కొరియా అణు, క్షిపణి ముప్పులను ఎదుర్కొనేందుకు ఈ విన్యాసం నిర్వహిస్తున్నట్లు మూడు దేశాలు చెబుతున్నాయి. మరోవైపు అమెరికా నౌకాదళం కొత్త దీర్ఘశ్రేణి LRAAM 'Malice క్షిపణిని కూడా ఆవిష్కరించింది. దీని పరిధి సుమారు 250 నాటికల్ మైళ్లు (463 కి.మీ.)గా వెల్లడైంది. 4వ, 5వ, 6వ తరం యుద్ధ విమానాల కోసం దీనిని అభివృద్ధి చేస్తున్నట్లు అమెరికా నేవీ తెలిపింది. అందుకే అసలు ప్రశ్న ఒక్కటే.. అమెరికా ఇరాన్ యుద్ధాన్ని ఆపింది శాంతి కోసం తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయమా? లేక క్షీణిస్తున్న ఆయుధ నిల్వలకు సమయం కొనుగోలు చేసేందుకా? తాజా పరిణామాలు మాత్రం అమెరికా ముందు యుద్ధ సామర్థ్యంతో పాటు ఆయుధ ఉత్పత్తి సామర్థ్యాన్ని వేగంగా పెంచాల్సిన అవసరం ఉందనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

# 15,000 అడుగుల ఎత్తులో వింత ప్రపంచం..

ఆక్సిజన్ కొరత ఉంటుంది. చెట్లు అసలు ఉండవు, చలి ఎముకలను కొరికేంత తీవ్రంగా ఉంటుందిమనుషులు నివసించడానికి వీలులేని పరిస్థితులు ఉన్నప్పటికీ, కొండల నడుమ ఒక అద్భుతమైన జీవితాన్ని సాగిస్తున్నారు హిమాచల్ ప్రదేశ్‌లోని కోమిక్ గ్రామ ప్రజలు. స్పితి వ్యాలీలో సముద్ర మట్టానికి సుమారు 15,000 అడుగుల ఎత్తులో కొలువుదీరిన ఈ గ్రామం, రహదారి సౌకర్యం ఉన్న ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన గ్రామాలలో ఒకటిగా పేరొందింది. అరుదైన భౌగోళిక పరిస్థితులు: కోమిక్‌లో అడుగుపెట్టగానే ఎవరికైనా శ్వాస తీసుకోవడం కష్టమవుతుంది. సాధారణ ప్రాంతాలతో పోలిస్తే ఇక్కడ గాలిలో ఆక్సిజన్ శాతం దాదాపు 50 శాతం తక్కువగా ఉంటుంది. తీవ్రమైన ఎత్తు వల్ల చెట్లు చేమలు కూడా పెరగవు. చుట్టూ కేవలం బంజెరు కొండలు, మంచు శ్రేణులు మాత్రమే కనిపిస్తాయి. అయితే, తరతరాలుగా ఇక్కడే నివసిస్తున్న స్థానికుల శరీరాల్లో ఎర్ర రక్తకణాలు ఎక్కువగా ఉండటం వల్ల ఈ తక్కువ ఆక్సిజన్‌లోనూ వారు అలసిపోకుండా పనులు చేసుకోగలరు.

గడ్డకట్టే చలిని తట్టుకునే సాంప్రదాయ చిట్కాలు:

శీతాకాలంలో ఉష్ణోగ్రతలు మైనస్ డిగ్రీలకు పడిపోతాయి. అంతటి చలి నుంచి రక్షణ పొందేందుకు ఇక్కడి ప్రజలు 2 అడుగుల మందపాటి మట్టి గోడలతో ఇళ్లను నిర్మించుకుంటారు. ఇవి లోపల వేడిని బయటకు పోకుండా కాపాడతాయి. చెట్లు లేకపోవడంతో యాక్‌లు, పశువుల ఎండిన పిడకలనే ఇళ్లను వెచ్చగా ఉంచేందుకు, వంట కోసం ఉపయోగిస్తారు. నీరు గడ్డకట్టినా, భూగర్భం నుంచి ప్రవహించే ఒక ప్రత్యేక గ్లేసియర్ నీటి ఊట ద్వారా ఏడాది పొడవునా తాగునీరు లభిస్తుంది. శరీరానికి తక్షణ శక్తిని, వేడిని ఇచ్చేందుకు జొన్న సత్తు, ఆవు నెయ్యి, జున్ను, చక్కెర కలిపి తయారుచేసే చిరాల్ అనే సాంప్రదాయ ఆహారాన్ని వీరు తింటారు. కేవలం 12 నుండి 15 ఇళ్లు మాత్రమే ఉండే ఈ చిన్న గ్రామంలో మొబైల్ నెట్‌వర్క్ సేవలు చాలా పరిమితం. కానీ, ఏ ఇంట్లో వేడుక జరిగినా గ్రామంలోని ప్రతి ఒక్కరూ వచ్చి సహాయం చేసుకునే అద్భుతమైన ఐక్యత ఇక్కడ కనిపిస్తుంది. కృత్రిమ సౌకర్యాలు లేకపోయినా, ప్రకృతితో మమేకమై ప్రశాంతమైన జీవనం సాగిస్తున్న కోమిక్ గ్రామస్థుల జీవనశైలి నేటి ప్రపంచానికి ఒక గొప్ప ఆశ్చర్యం.

# బాస్ కాదు అంతకు మించి..

ఉద్యోగుల పనితీరు, సహోద్యోగుల ఫీడ్‌బ్యాక్, నాయకత్వ లక్షణాలు తదితర అంశాలను విశ్లేషించి ప్రమోషన్‌కు ూ× సిఫార్సు చేస్తోంది. ఈ విధానం వ్యక్తిగత పక్షపాతాలను తగ్గించి మరింత ఆబ్జెక్టివ్‌గా నిర్ణయాలు తీసుకునేందుకు ఉపయోగపడుతుందని కంపెనీ భావిస్తోంది. ఉద్యోగుల పనితీరును అంచనా వేసి ఇంక్రిమెంట్స్, ప్రమోషన్ ఇవ్వడం సాధారణంగా మేనేజర్ల నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. అయితే ఓ బిలియనీర్ వ్యాపారవేత్తకు చెందిన కంపెనీలో మాత్రం ఈ ప్రక్రియలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటోంది. తమ కంపెనీ ఉద్యోగుల్లో ఎవరికి ప్రమోషన్ ఇవ్వాలో నిర్ణయించేందుకు ూ× వ్యవస్థను ఉపయోగిస్తున్నట్లు ఫుడ్-టెక్ కంపెనీ ఔశీఅవతీ వ్యవస్థాపకుడు, బిలియనీర్ వ్యాపారవేత్త మార్క్ లోర్ వెల్లడించారు. మార్క్ లోర్‌కు చెందిన ఔశీఅవతీలో ఉద్యోగుల పనితీరును అంచనా వేసేందుకు ప్రత్యేకమైన ూ× ఆధారిత వ్యవస్థను ఉపయోగిస్తున్నారు. సహోద్యోగుల అభిప్రాయాలు, పనితీరు అంచనాలు, నాయకత్వ లక్షణాలు, ప్రవర్తన వంటి అంశాలను ఈ వ్యవస్థ పరిశీలిస్తుంది. ప్రతి ఆరు నెలలకు ఒక ఉద్యోగి పనితీరును కనీసం 12 మంది సహోద్యోగులు వివిధ అంశాలపై అంచనా వేస్తారు. వారి రేటింగ్‌లతో పాటు రాతపూర్వక ఫీడ్‌బ్యాక్‌ను కూడా ూ× వ్యవస్థకు అందిస్తారు. అనంతరం ఉద్యోగి పనితీరుపై ఒక సమగ్ర నివేదికను ూ× రూపొందిస్తుంఉద్యోగి పనితీరుని అంచనా వేయడంతో పాటు కంపెనీ ఖుశ్రీబవూఎశీజవ =వజూశ్రీఖఎవఎవత్ (వాూ=) అనే ప్రత్యేకమైన ప్రమాణాన్ని కూడా ఉపయోగిస్తుంది. ఒక ఉద్యోగి స్థానంలో అదే స్థాయిలో మరో వ్యక్తిని నియమించడం ఎంత కష్టమో అంచనా వేయడమే ఈ మెట్రిక్ ఉద్దేశం. ఉద్యోగి పనితీరు స్కోర్, వాూ= స్కోర్ వంటి అంశాలను కలిపి ూ× ప్రమోషన్‌కు సిఫార్సు చేస్తుంది. దీంతో ప్రమోషన్ నిర్ణయాలు మేనజర్ వంటి వ్యక్తిగత అభిప్రాయాల కంటే డేటా ఆధారంగా, మరింత ఆబ్జెక్టివ్‌గా ఉండే అవకాశం ఉందని మార్క్ లోర్ అభిప్రాయపడ్డారు.

ూ× నిర్ణయమే ఫైనల్ కాదు

అయితే ఏ ఉద్యోగికి ప్రమోషన్ ఇవ్వాలన్న విషయంలో ూ× ఇచ్చిన సిఫార్సే తుది నిర్ణయం కాదు. ూ× మోడల్ ఏదైనా ముఖ్యమైన సందర్భాన్ని లేదా సమాచారాన్ని పరిగణనలోకి తీసుకోలేదని మేనేజర్లు భావిస్తే.. దాని సిఫార్సును మార్చే అవకాశం వారికి ఉంటుంది. అయితే కంపెనీ వ్యవస్థ మెరుగుపడుతున్న కొద్దీ ూ× సిఫార్సులతో విభేదించే సందర్భాలు తగ్గుతున్నాయని లోర్ తెలిపారు. ఉద్యోగులకు ప్రమోషన్ ఇచ్చే విషయంలో మేనేజర్ల వ్యక్తిగత అభిప్రాయాలు, పక్షపాతాలు ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా మహిళలు, మైనారిటీ వర్గాలకు చెందిన ఉద్యోగుల విషయంలో సబ్జెక్టివ్ అంచనాలు ప్రతికూల ప్రభావం చూపవచ్చని లోర్ అభిప్రాయపడ్డారు. అందుకే ఒకే విధమైన ప్రమాణాలతో ఉద్యోగుల పనితీరును అంచనా వేయడం ద్వారా ప్రమోషన్ ప్రక్రియలో పారదర్శకత, సమానత్వం పెంచవచ్చని కంపెనీ భావిస్తోంది.

జీతాల్లోనూ పారదర్శకత

ఔశీఅవతీ కంపెనీలో డేటా ఆధారిత నిర్ణయాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఈ విధానం ద్వారా తెలుస్తోంది. సంస్థలో ఉద్యోగుల స్థాయిలను తైక్వాండో బెల్ట్ ర్యాంకింగ్స్ తరహాలో వివిధ రంగులతో గుర్తించే విధానాన్ని కూడా ఉపయోగిస్తున్నారు. అంతేకాదు.. ఉద్యోగులు తమ సహోద్యోగులు ఎంత జీతం పొందుతున్నారో తెలుసుకునేలా పారదర్శకమైన పరిహార విధానాన్ని కంపెనీ అమలు చేస్తోంది.

ూ×తో ఉద్యోగుల భవిష్యత్తు నిర్ణయమా?

ఉద్యోగుల పనితీరు, ప్రమోషన్ల వంటి కీలక నిర్ణయాల్లో ూ× టెక్నాలజీని వినియోగించడం కార్పొరేట్ ప్రపంచంలో కొత్త చర్చకు దారితీస్తోంది. మానవ నిర్ణయాల్లో ఉండే పక్షపాతాన్ని తగ్గించడంలో ూ× ఉపయోగపడొచ్చనే వాదన ఒకవైపు ఉంటే.. ఉద్యోగి పనితీరును కేవలం డేటా ఆధారంగా అంచనా వేయడం ఎంతవరకు సరైనదనే ప్రశ్న కూడా మరోవైపు ఉంది. ఎవరికి ప్రమోషన్లు ఇవ్వాలని ూ× సిఫార్సు చేయడం వరకు ఓకే కానీ.. తుది నిర్ణయం తీసుకునే అధికారం మేనేజర్లకే ఉండాలన్నది కొందరి అభిప్రాయంగా ఉంది. మరికొందరు మాత్రం మేనేజర్ల పక్షపాతం లేకుండా.. పూర్తి పారదర్శకంగా పనితీరు బేరిజు వేయాలంటే ఏఐ బెస్ట్ అని అభిప్రాయపడుతున్నారు.

## యూనిఫామ్‌లో ఉంటే DGP.. బ్యాట్ పడితే MSD.. సెంచరీతో సత్తా చాటిన సీవీ ఆనంద్

బౌలింగ్‌లోనూ రాణించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారుతెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ క్రికెట్‌లో మరోసారి తన సత్తా చాటారు. ఆయన పోలీస్ యూనిఫామ్‌లో ఉంటే డీజీపీగా డ్యూటీ చేస్తున్నారు. బ్యాట్ పడితే మాత్రం ఎంఎస్‌డీ (మహేంద్ర సింగ్ ధోని)లా అదరగొడుతున్నారు. పోలీస్ బాధ్యతలతో బిజీగా ఉంటూనే క్రికెట్‌పై తనకున్న ఆసక్తిని కొనసాగిస్తున్నారు. తాజాగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న సి-డివిజన్ వన్డే లీగ్ ఛాంపియన్‌షిప్‌లో అద్భుతమైన సెంచరీ సాధించారు. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సికింద్రాబాద్ క్లబ్ తరఫున ఆడిన సీవీ ఆనంద్ 126 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. సికింద్రాబాద్ క్లబ్, హైదరాబాద్ డిస్ట్రిక్ట్ జట్ల మధ్య జరిగిన ఈ మ్యాచ్‌లో సీవీ ఆనంద్ ఓపెనర్‌గా బరిలోకి దిగారు. కేవలం 82 బంతుల్లోనే 126 పరుగులు చేసి ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డారు. ఆయన ఇన్నింగ్స్‌లో బౌండరీలు, సిక్సర్లతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. ఆయన అద్భుత ఇన్నింగ్స్‌తో సికింద్రాబాద్ క్లబ్ భారీ స్కోరు సాధించింది. బ్యాటింగ్‌తోనే కాకుండా బౌలింగ్‌లోనూ సీవీ ఆనంద్ రాణించారు. దీంతో సికింద్రాబాద్ క్లబ్ విజయంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఈ మ్యాచ్‌లో ఆయన సెంచరీ డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ లీగ్‌లో నమోదు చేసిన తొలి శతకంగా నిలిచింది. సీవీ ఆనంద్‌కు క్రికెట్‌తో అనుబంధం కొత్తది కాదు. ఐపీఎస్‌లోకి రాకముందే ఆయన క్రికెట్‌లో చురుకుగా ఉండేవారు. చిన్ననాటి నుంచే క్రికెట్‌పై ఆసక్తి పెంచుకున్న ఆయన అండర్-22 స్థాయిలోనూ ఆడారు. సికింద్రాబాద్ క్లబ్ తరఫున గతంలోనూ పలు సెంచరీలు సాధించారు. 2025లో కూడా ఆయన వరుసగా సెంచరీలు నమోదు చేసిన సందర్భాలు ఉన్నాయి. క్రికెట్‌తో పాటు ఇతర క్రీడలపైనా ఆసక్తి ఉన్న సీవీ ఆనంద్.. టెన్నిస్, గోల్ఫ్ వంటి క్రీడల్లోనూ పాల్గొంటూ తన ఫిట్‌నెస్‌ను కొనసాగిస్తున్నారు. తాజాగా బ్యాట్‌తో మెరిసిన డీజీపీ ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# హైదరాబాద్‌కు మరో భారీ క్రికెట్ స్టేడియం..!

ముచ్చెర్ల సమీపంలో ఏర్పాటు చేయనున్న ఈ ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం భూమి అందించనుండగా, బీసీసీఐ నిర్మాణం, నిర్వహణకు నిధులు సమకూర్చే ప్రతిపాదన ఉందిహైదరాబాద్ క్రీడా రంగంలో మరో భారీ ప్రాజెక్ట్‌కు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. భారత్ ఫ్యూచర్ సిటీలో సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ స్టేడియంలో 1.32 లక్షలకుపైగా ప్రేక్షకులు కూర్చునే సామర్థ్యం ఉండేలా ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియంగా ఉన్న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంతో పోటీ పడనుందిముచ్చెర్ల సమీపంలో ప్రతిపాదిత నిర్మాణం ఈ భారీ స్టేడియాన్ని రంగారెడ్డి జిల్లాలోని ముచ్చెర్ల సమీపంలోని భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. భవిష్యత్తులో హైదరాబాద్‌కు కీలక పట్టణ విస్తరణ కేంద్రంగా మారనున్న ఈ ప్రాంతాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలనే ప్రణాళికల్లో భాగంగా ఈ స్టేడియాన్ని ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ప్రధాన రహదారి మార్గాలతో అనుసంధానం ఉండేలా ప్రాజెక్ట్‌ను రూపొందించనున్నారు. ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ (్రా==), రీజినల్ రింగ్ రోడ్ (===), రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సులభంగా చేరుకునే విధంగా కనెక్టివిటీని అభివృద్ధి చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం.

డిసెంబర్‌లో శంకుస్థాపనకు అవకాశం

స్టేడియం నిర్మాణానికి సంబంధించిన పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ ఏడాది డిసెంబర్‌లో శంకుస్థాపన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే తుది తేదీ, నిర్మాణ సంస్థ, పూర్తి ప్రాజెక్ట్ షెడ్యూల్ వంటి అంశాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం-బీసీసీఐ భాగస్వామ్యంతో నిర్మాణం?

ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ కోసం తెలంగాణ ప్రభుత్వం భూమిని సమకూర్చనుండగా, భారత క్రికెట్ నియంత్రణ మండలి (దీజజ×) నిర్మాణం, నిర్వహణకు నిధులు సమకూర్చే ప్రతిపాదన ఉన్నట్లు సమాచారం. ఈ మోడల్‌పై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. క్రికెట్ స్టేడియంతో పాటు భారత్ ఫ్యూచర్ సిటీలో మరిన్ని క్రీడా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. భారీ అంతర్జాతీయ మ్యాచ్‌లు, క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించగల సామర్థ్యంతో స్టేడియం ఏర్పడితే హైదరాబాద్‌కు క్రీడా పర్యాటకం, అంతర్జాతీయ ఈవెంట్ల పరంగా మరింత గుర్తింపు వచ్చే అవకాశం ఉంది.

# పెద్దపల్లిలో నీట్-పీజీ పరీక్షా కేంద్రాలను సందర్శించిన

-రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి, మంథని, ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక) :

పెద్దపల్లి పట్టణంలో ఆదివారం నిర్వహించిన నీట్-పీజీ 2026 పరీక్షల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,పెద్దపల్లి డీసీపీతో కలిసి ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షాకేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు,భద్రతా ఏర్పాట్లను సీపీ పరిశీలించారు. పరీక్షకు హాజరైన అభ్యర్థుల సంఖ్య, భద్రతా ఏర్పాట్ల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే,పరీక్షలు ముగిసిన అనంతరం ప్రశ్నపత్రాలు,ఇతర పరీక్షా సామగ్రిని సురక్షితంగా తరలించే విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పెద్దపల్లి జోన్





పరిధిలోని మూడు పరీక్షా కేంద్రాల్లో నీట్-పీజీ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి మండలం పెద్దకల్వలలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, పెద్దపల్లిలోని బందారికుంట సమీపంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల, రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ట్రాఫిక్ నిర్వహణతో పాటు పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు ముగిసిన అనంతరం ప్రశ్నపత్రాలు,ఇతర పరీక్షా సామగ్రిని సురక్షితంగా గమ్యస్థానాలకు తరలించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం అన్ని పరీక్షా కేంద్రాల్లో ప్రశాంత వాతావరణం నెలకొని ఉందని,అభ్యర్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని పోలీస్ కమిషనర్ కోరారు.

# సెంటనరీ కాలనీలోని మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

-యాదవ సంఘం ఆధ్వర్యంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కి ఘన సన్మానం

మంథని, ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక):

మంథని నియోజకవర్గంలోని రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సెంటనరీ కాలనీలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పర్యటించారు. మార్కెట్ చౌరస్తాలోని శ్రీరామాంజనేయ మేకల మండీ వద్ద గల మైసమ్మ ఆలయాన్ని ఆయన దర్శించుకున్నారు. ఈ ఆలయం ఇటీవల పదవ వార్షికోత్సవం జరుపుకున్న సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అమ్మవారికి టెంకా





య కొట్టి పూజలు చేశారు. అనంతరం యాదవ సంఘం ఆధ్వర్యంలో మంత్రిని శాలువాతో ఘనంగా సన్మానించారు. మంత్రి వెంట మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిందం మహేష్, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు ఎల్లే రామ్మూర్తి, యాదవ సంఘం ప్రజాప్రతినిధులు, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కులపై రాజీ లేదు!

-1/70 చట్టాన్ని కాపాడాలి.. ఐదో షెడ్యూల్‌ను రక్షించాలి
-పీసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి
-పోడు భూములకు హక్కులు కల్పించాలి..
జీవో 3 సాధించాలి
-ఆదివాసీ రాష్ట్ర నాయకులు కోరెం వెంకటేశ్వర్లు డిమాండ్

కొత్తగూడెం: ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక )

ఆదివాసీల హక్కులను హరించే చర్యలను తక్షణమే అడ్డుకోవాలని, రాజ్యాంగం కల్పించిన రక్షణలను పకడ్బందీగా అమలు చేయాలని ఆదివాసీ రాష్ట్ర నాయకులు కోరెం వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసీల భూములు, అటవీ హక్కులు, ఉద్యోగాలు, స్వపరిపాలనకు రక్షణగా ఉన్న 1/70 చట్టాన్ని కాపాడాలని, ఐదో షెడ్యూల్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన కోరారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఆదివాసీల భూములు



అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తరతరాలుగా పోడు సాగుపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీలకు భూమిపై హక్కులు కల్పించి, వారి జీవన భద్రతకు ప్రభుత్వం హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీసా చట్టాన్ని కాగితాలకే పరిమితం చేయకుండా గ్రామస్థాయిలో పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. గ్రామసభలకు రాజ్యాంగబద్ధమైన అధికారాలను కల్పించి, ఆదివాసీ ప్రాంతాల్లో భూమి, అటవీ సంపద, సహజ వనరులపై స్థానిక ప్రజల హక్కులను గౌరవించాలని స్పష్టం చేశారు. అలాగే జీవో 3ను సాధించి ఆదివాసీ యువత ఉద్యోగ హక్కులను కాపాడాలని కోరెం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రిజర్వేషన్లను రక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ఆదివాసీల భూమి--అడవి--ఉద్యోగం--స్వపరిపాలన హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తా మని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదివాసీల ప్రధాన డిమాండ్లను పరిష్కరిం చాలని కోరారు.

# రైతు బజార్ కూరగాయల మార్కెట్ లో కుళ్ళిన చేత్తతో నిండి దుర్వాసన

-రోగాలకు మహా ముఖద్వారం కూరగాయలపై
బ్యాక్టీరియా ఫంగస్
-పట్టించుకోని మున్సిపల్ అధికారులు
విరుచుకుపడుతున్న వినియోగదారులు

జగిత్యాల టౌన్, ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని రైతుబజార్ మార్కెట్ కుళ్ళిన చెత్తతో నిండి దుర్వాసన వెదజల్లడంతో కూరగాయలకు వచ్చే వినియోగదారులకు ఇబ్బంది కల్గడమే గాక దుర్వాసనతో నిండి కూరగాయలు కొనడానికి స్టాండింగ్ లోకి వెల్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కుళ్ళిన చెత్తతో కూరగాయలకు బ్యాక్టీరియా ఫంగస్ సోకి రోగాలకు నిలయంగా మారింది. మున్సిపల్ అధికారులు ఏ






మాత్రం పట్టించుకోకుండ గాలికి వదిలేసి రోగాల రొంపులోకి నెమ్మదిగా తోసేస్తున్నారు. ముందే వానకాలం దానికి తోడు ముసుర్లు అయిన కూడ మున్సిపల్ అధికారులకు సోయి లేదంటే పరిపాలన ఏ స్థాయిలో ఉందో ఈ కుళ్ళిన చెత్త మార్కెట్ ను చుస్తే అందరికి అర్థం అవుతుందని వినియోగదారులు తీవ్రంగా వాపోతున్నారు. ఈ కూరగాయల మార్కెట్ ను మున్ముందు డంపింగ్ యార్డ్ లాగా తయారు చేస్తారేమోనని పట్టణ వాసులు మున్సిపల్ పై దుమ్మెత్తి పోస్తున్నారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

-జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగస్టు 30

సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచిం చారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత



శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం భద్రాచలం** సబ్ కలెక్టర్ కార్యాలయంలో, కొత్తగూడెం ఆర్డీవోకా ర్యాలయంలో,జిల్లాలోని అన్నీ మండల పరిషత్ కార్యాలయాలలో ప్రజావాణి నిర్వహించబడు తుందని తెలిపారు.కావున ప్రజలు ఈ అవకాశాన్నివినియోగి ంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో ఆదివా రం కోరారు.

## జర్నలిస్టుస్సు పాస్‌ను కండక్టర్‌కు చూపించాలి

-జర్నలిస్టులకు కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ దినేష్ సూచన




కామారెడ్డి, ఆగస్టు 30,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే కామారెడ్డి జిల్లా జర్నలిస్టులు ప్రభుత్వం జారీ చేసిన జర్నలిస్ట్ బస్సు పాస్‌ను విధిగా కండక్టర్‌కు చూపించాలని కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ దినేష్ కోరారు. ఇటీవల ఓ వ్యక్తి గతంలో ప్రముఖ జర్నలిస్టుకు జారీ చేసిన బస్సు పాస్‌పై తేదీని మార్చి, తన పాస్‌గా చూపిస్తూ కామారెడ్డి నుంచి నిజాంసాగర్ వరకు ప్రయాణించిన ఘటన తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయాన్ని గమనించిన కండక్టర్ సదరు వ్యక్తిని ప్రశ్నించగా, సరైన బస్సు పాస్ లేదని గుర్తించి టికెట్‌కు సంబంధించిన నగదును వసూలు చేసినట్లు తెలిపారు. ఇలాంటి ఘటనల వల్ల ఆర్టీసీకి ఆదాయ నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. జర్నలిస్టుల బస్సు పాస్‌ల దుర్వినియోగాన్ని నివారించేందుకు, బస్సులో ప్రయాణించే సమయంలో ప్రతి జర్నలిస్టు తమకు ప్రభుత్వం జారీ చేసిన చెల్లుబాటు అయ్యే బస్సు పాస్‌ను కండక్టర్‌కు తప్పనిసరిగా చూపించాలని డిపో మేనేజర్ దినేష్ సూచించారు. ఆర్టీసీ సిబ్బందికి సహకరించి పాస్‌లను సక్రమంగా వినియోగించాలని అయన జర్నలిస్టులను కోరారు.

## బోధనపు తిరుపతి మృతితో పోరండ్లలో విషాద ఛాయలు

జగిత్యాల, ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన మాజీ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బోధనపు తిరుపతి మృతితో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. అందరినీ ఆప్యాయంగా పలకరించే మంచి వ్యక్తిత్వం కలిగిన తిరుపతి మరణం గ్రామానికి తీరని లోటని సర్పంచ్ నక్కా హరీష్



ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. పలువురు గ్రామ ప్రముఖులు స్థానికులు ఆయనకు నివాళులర్పించారు.

## మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సాయం



మంగపేట,ఆగస్టు 30:(తెలంగాణ పత్రిక)

కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కల్తి బుచ్చిరాములు మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పార్టీ నాయకులు పరామర్శించారు. మంత్రి సీతక్క ఆదేశాలు, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు తదితరులు బుచ్చిరాములు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం దశదిన కర్మల ఖర్చుల నిమిత్తం రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. బుచ్చిరాములు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, ఏటూరునాగారం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏంపెల్లి వీరస్వామి, జిల్లా కార్యదర్శి మూగల చంటి, మండల నాయకులు గంగినేని శేషగిరి, యువజన కాంగ్రెస్ మండల గౌరవ అధ్యక్షుడు కురుసం రమేష్, బూర్గుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మన గ్రామం మన బాధ్యత

-మన దేశం మన బాధ్యత
-స్వచ్ఛంద సేవాకర్త దేవరగట్టు బాల ప్రసాద్

కామారెడ్డి, ఆగస్టు 30,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ముఖ్యంగా ఈ రోజుల్లో ఇంగ్లీష్‌పై పట్టు, టెక్నాలజీపై అవగాహన,కొత్త విషయాలను నేర్చుకునే ఆసక్తి విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో అవసరం అని దోమకొండ గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ స్వచ్ఛంద సేవకుడు దేవరగట్టు బాల ప్రసాద్ వివరించారు. అందులో భాగంగా నేను కొంతమంది మిత్రులు కలిసి ప్రతి నెలా కొంత మొత్తాన్ని పొదుపు చేసి, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఇంగ్లీష్‌పై పట్టు పెంచేందుకు డిక్షనరీలను ఉచితంగా అందించాలనే చిన్న ప్రయత్నం ప్రారంభించాం. గత వారం ఈ వారం కలిపి దాదాపు 3 ప్రభుత్వ పాఠశాలల్లో 400 మంది విద్యార్థులకు డిక్షనరీలను అందించగలిగాం. విద్యార్థులకు మేము ఒక చిన్న లక్ష్యాన్ని కూడా ఇచ్చాం రోజుకు కనీసం 10 కొత్త ఇంగ్లీష్ పదాలు నేర్చుకుందాం. రోజుకు 10 పదాలు ? నెలకు 300 పదాలు ? సంవత్సరానికి 3,600 కొత్త పదాలు!

ఇది కేవలం డిక్షనరీ ఇవ్వడం కాదు...
ఒక విద్యార్థి ఆలోచించే విధానాన్ని మార్చే ప్రయత్నం.
ఒక కుటుంబ భవిష్యత్తును మార్చే ప్రయత్నం.
ఒక గ్రామ భవిష్యత్తును మార్చే ప్రయత్నం.
మన దేశంలోని ప్రతి విద్యార్థి భవిష్యత్తును మనం మార్చలేకపోవచ్చు.
కానీ మన గ్రామంలో, మన చుట్టుపక్కల ప్రాంతాల్లో చదువుకుంటున్న కొంతమంది విద్యార్థుల జీవితాల్లో అయినా వెలుగులు నింపే శక్తిని భగవంతుడు మనకు ఇచ్చాడు.
అందుకే మన వంతు ప్రయత్నం మనం చేద్దాం.
ఈ రోజు మనం ఒక విద్యార్థికి ఒక పుస్తకం ఇస్తే
రేపు ఆ విద్యార్థి ఒక కుటుంబాన్ని పైకి తీసుకురావచ్చు.
ఈ రోజు మనం ఒక విద్యార్థికి ఒక అవకాశం ఇస్తే...
రేపు ఆ విద్యార్థి పదిమందికి అవకాశాలు కల్పించవచ్చు.
మన లక్ష్యం కేవలం ఉద్యోగాలు పొందే విద్యార్థులను తయారు చేయడం కాదు ఉద్యోగాలు సృష్టించే స్థాయికి వారి ఆలోచనలను పెంచాలి.టెక్నాలజీని ఉపయోగించి కొత్త అవకాశాలను సృష్టించేలా చేయాలి. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా తీర్చిదిద్దాలి.మన గ్రామాల నుంచే కంపెనీలు స్థాపించే యువతను తయారు చేయాలి.
ఒక విద్యార్థి ఎదిగితే ఒక కుటుంబం ఎదుగుతుంది.
ఒక కుటుంబం ఎదిగితే ఒక గ్రామం ఎదుగుతుంది.
ఒక గ్రామం ఎదిగితే మన దేశం ఎదుగుతుంది.
మన చిన్న పొదుపు
మన చిన్న ప్రయత్నం...
మన చిన్న సమయం...
ఒక విద్యార్థి జీవితంలో మాత్రం చాలా పెద్ద మార్పుకు కారణం కావచ్చు. రండమన చుట్టూ ఉన్న విద్యార్థుల భవిష్యత్తులో మన వంతు వెలుగును నింపుదాం. గ్రామీణ విద్యార్థులను బలపరుద్దాంవారి ఆలోచనలను పెంచుదావారి కలలకు రెక్కలు తొడుగుదాం. మన గ్రామాలను, మన సమాజాన్ని, మన భారతదేశాన్ని మరింత పటిష్టం చేద్దాం.



# రాష్ట్రంలో తెలంగాణ రక్షణ సేన దూసుకెళ్తుంది

-వైద్యం, విద్య, ఉపాధి, వ్యవసాయం పేదలకు భారం కావద్దనే పాంచజన్య పథకాల హామీ
-టిఆర్ఎస్ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ ఎదురు గట్ల సంపత్ గౌడ్

కామారెడ్డి ,ఆగస్టు 30, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్రంలో, ఎల్లారెడ్డి నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ దూసుకెళ్తుందని ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎదురు గట్ల సంపత్ గౌడ్ అన్నారు. ఆదివారం సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి, అమర్ల బండ, తుక్కోజి వాడి గ్రామాలకు చెందిన 50 మంది కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల, బీజేపీ పార్టీ లకు రాజీనామా చేసి ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, పేదల సంక్షేమమే టిఆర్ఎస్ పార్టీ లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం, ఉచిత విద్య అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవితక్క కంకణం కట్టుకున్నారన్నారు. యువతకు ఉపాధి కల్పించేందుకు ఉపాధి పథకం , రైతుల అభివృద్ధి గేయంగా వ్యవసాయ పథకం, సామాజిక న్యాయమే లక్ష్యంగా సమాజంలోని సబ్బండ వర్గాలకు న్యాయం చేయాలని కవితక్క కంకణం కట్టుకున్నారన్నారు. పాంచజన్య పథకాలతో టి ఆర్ ఎస్ ముందుకెళ్తుందన్నారు. సదాశివ నగర్ మండల కేంద్రంలో పార్టీని ముందుకు తీసుకెళ్తున్న మండల అధ్యక్షుడు సాయ గౌడ్ ని ఈ సందర్భంగా అభినందించారు.

**పార్టీ లో చేరికలు**

సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన ఉప్పల్ వాయి సంధ్య, తండా స్వామి, చాకలి స్వామి, చాకలి సౌందర్య, చాకలి రాజవ్వ, డంగు వెంకటి, అస లింగం, మధు, రమేష్, రాజు, అమర్ల బండ కు చెందిన వార్డు మెంబర్ గుండెల్లి జీవిత, పరిధిపేట గోదావరి, పరిధిపేట రావణ్, గుండెల్లి సాయి కుమార్,తుక్కోజీ వాడి గ్రామానికి చెందిన జెర్రి పోతుల రాజవ్వ, రజిత, లత, మ్యాదరి భాస్కర్, జర్రి పోతుల లింగం, రాజయ్య, జెర్రి పోతుల గంగా సాయిలు, కడ్తాల నవీన్, గైని చింటూ లు పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు సాయ గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జి మోసర్ల శ్రీకాంత్ రెడ్డి, చాకలి లింగం, సాయిలు, రాజయ్య, కడ్తాలా నవీన్, గ్రామ అధ్యక్షుడు కడ్తాలా రాజు,అరగొండ రవి, పాల్గొన్నారు.

# దోమకొండ-బి టి ఎస్ వద్ద అండర్ పాస్ వంతెన మంజూరుకు ఎంపీ, ప్రభుత్వ సలహాదారుల హామీ

-స్థలాన్ని పరిశీలించిన ఎంపీ, ప్రభుత్వ సలహాదారులు, ఎన్ హెచ్ ఎ ఐ అధికారులు

కామారెడ్డి ,ఆగస్టు 30, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ-బీసిక్రాస్ రస్తా వద్ద అండర్ పాస్ వంతెన, రహదారి విస్తరణ పనుల మంజూరీకి జహీరా బాద్ ఎంపీ సురేష్ షెట్కార్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ హామీ ఇచ్చారు. దోమకొండ తో పాటు అంతర్ జిల్లాల ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారిన వంతెనను ఎన్ హెచ్ ఏ ఐ పిడి నాగేశ్వరరావుతో పాటు ఎంపీ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పరిశీలించారు. ఏళ్లుగా అపరిష్కృతంగా మిగిలిన వంతెన సమస్య విషయమై మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల్ గౌడ్, దోమకొండ సర్పంచ్ ఐరేని నర్సయ్య వివరించారు. దోమకొండ- బి టి ఎస్ చౌరస్తా వద్ద ప్రయాణికులకు, భారీ వాహనాలకు అనుకూలంగా వంతెన లేకపోవడంతో సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్నామని పేర్కొన్నారు. ప్రయాణికులు రోడ్డు దాటటానికి కిలోమీటర్ దూరం కాలినడకన వెళ్లాల్సి వస్తుందని పేర్కొన్నారు. బస్సులు ఇతర భారీ వాహనాలు మూడు కిలోమీటర్ల దూరం వరకు వెళ్లి యూటర్న్ చేసుకోవాల్సి వస్తుందని తెలిపారు. దోమకొండ చౌరస్తా మీదుగా కరీంనగర్, సిద్దిపేట, వరంగల్, మెదక్, నల్గొండ జిల్లాల వారు ప్రయాణం చేస్తుంటారని తెలిపారు. దూర భారం, వ్యయ ప్రయాసలు పడుతూ తమ ప్రాంతం తో పాటు అంతర్ జిల్లా ప్రయాణికులు సైతం ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. కొత్తగా నిర్మాణం చేపట్టాల్సిన అండర్ పాస్ వంతెన, రహదారి విస్తరణ విషయంలో అనుకూలమైన స్థలాన్ని చూపించారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అండర్ పాస్ వంతెన, రహదారి విస్తరణ పనులు చేపట్టాలని వారు కోరారు. అండర్ పాస్ వంతెన నిర్మాణంతో పాటు ప్రయాణికులకు అనుకూలంగా ఇరువైపులా బస్సు షెల్టర్, సీసీ కెమెరాలు, రహదారి వెంట ఇరువైపులా ఇనుప కంచె ఏర్పాటు చేయాలని కోరారు. ఆయా సమస్యలను విన్నవించగా, వంతెన నిర్మాణం కోసము తొందరలో సర్వే చేసి ప్రతిపాదనలు తయారు చేయించాలని ఎంపీ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ఎన్ హెచ్ ఏ ఐ పీడీ ని ఆదేశించారు. తొందర్లోనే అండర్ పాస్ వంతెన, రహదారి విస్తరణ పనులకు మంజూరు ఇప్పిస్తామని ఎంపీ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హామీ ఇచ్చారు. గత రెండు సంవత్సరాలుగా అండర్పాస్ వంతెన విషయంలో పలుసార్లు ఎంపీకి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులకు, జిల్లా కలెక్టర్కు విన్నపాలు చేసుకోగా, ఎన్ హెచ్ ఎ ఐ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసినందుకు మాజీ జడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు కటికం శ్రీనివాస్, నాయకులు సీతారాం మధు, నేతుల సుధాకర్, మల్లేశం, మహమూద్, నాగరాజులు పాల్గొన్నారు.

# చెరుపల్లిలో వైభవంగా బోనాల పండుగ



మంగపేట,ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక):



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను చెరుపల్లి గ్రామంలో ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పవిత్ర శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. పండుగ రోజు ఉదయం మహిళలు సంప్రదాయ వస్త్రాలు ధరించి, పసుపు, కుంకుమ, వేపాకులతో ప్రత్యేకంగా అలంకరించిన బోనాలను సిద్ధం చేశారు. ముందుగా మహిళలంతా ఆ బోనాలతో కలిసి గ్రామ బొడ్డాయి దగ్గరికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, కష్టనష్టాలు తొలగిపోవాలని బొడ్డాయికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆ తర్వాత డప్పు చప్పుళ్లు, మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, వర్షాలు బాగా కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఈ సందర్భంగా అమ్మవారిని వేడుకున్నారు. చిన్నారులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొనడంతో బోనాల వేడుకలు చెరుపల్లిలో ఎంతో సందడిగా ముగిశాయి.

# సెప్టెంబర్ 3న 'హలో మాదిగ--చలో సిద్దిపేట'

**-అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు మహా బైక్ ర్యాలీ**
**-ప్రతి దళిత కుటుంబం నుంచి ఒక బైక్‌తో తరలి రావాలి**
**- ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్ మాదిగ**



**నంగునూరు, ఆగస్టు 30(తెలంగాణ పత్రిక):**

ఎస్సీల సంక్షేమం, హక్కులు, సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 3న సిద్ధిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న 'హలో మాదిగ--చలో సిద్ధిపేట' మహా బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, సిద్ధిపేట నియోజకవర్గ ఇంఛార్జి దేవులపల్లి రాజేందర్ మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షుడు కేదాసు మోహన్ ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం నంగునూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సెప్టెంబర్ 3న సిద్ధిపేటలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

**ఎస్సీ నిధులు ఎస్సీలకే కేటాయించాలి**

ఎస్సీ కార్పొరేషన్ నిధులను ఎస్సీల సంక్షేమం, అభివృద్ధి కోసమే కేటాయించాలని రాజేందర్ డిమాండ్ చేశారు. ఎస్సీల కోసం ప్రకటించిన సంక్షేమ పథకాలు పక్కదారి పట్టకుండా వాటి ప్రయోజనాలు నేరుగా అర్హులైన లబ్ధిదారులకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. చేవెళ్ల డిక్లరేషన్‌లో ప్రకటించిన అభయహస్తం పథకం కింద రూ.12 లక్షల ఆర్థిక సహాయాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళితుల సంక్షేమానికి సంబంధించిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం జాప్యం చేయకుండా స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు.

**సఫాయి కార్మికులకు రూ.25 వేల వేతనం ఇవ్వాలి**

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని రాజేందర్ అన్నారు. డ్రైనేజీల్లోకి దిగి మురుగు నీటి కాలువలను శుభ్రం చేస్తూ ప్రజారోగ్యాన్ని కాపాడుతున్న సఫాయి కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. వారికి నెలకు రూ.25 వేల కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యం, గ్రామాల పరిశుభ్రత కోసం నిరంతరం పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఉద్యోగ భద్రత, గౌరవప్రదమైన వేతనం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

**హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం**

"మన హక్కులను మనమే పోరాడి సాధించుకోవాలి" అని రాజేందర్ పిలుపునిచ్చారు. సిద్ధిపేట జిల్లా పరిధిలోని ప్రతి దళిత కుటుంబం నుంచి కనీసం ఒక బైక్‌తో సెప్టెంబర్ 3న సిద్ధిపేటకు తరలి వచ్చి మహా బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. అంబేద్కర్ ఆశయాల సాధన, ఎస్సీల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా ప్రభుత్వానికి తమ డిమాండ్లను బలంగా వినిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నరసింహులు, కొంకటి బాబు, మండల అధికార ప్రతినిధి దేవులపల్లి కృష్ణ, డి.శ్రీకాంత్, డి.అజిత్, డి.శేఖర్, డి.బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని విమర్శలు చేసినా జగిత్యాల అభివృద్ధి ఆగదు

**- ఎమ్మెల్యే సంజయ్ కుమార్**
**-ప్రజల సంక్షేమం కోసం పని చేస్తే కొందరు ప్రైవేట్ లిమిటెడ్ అంటున్నారు**
**-కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్సీగా ఉండి ఏం అభివృద్ధి చేశారు**



**జగిత్యాల, ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక):**

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఎవరిది అభివృద్ధి ఎవరిది అణచివేత దోరణి అన్నది జగిత్యాల ప్రజలకు తెలుసని జీవన్ రెడ్డి పై విరుచుకుపడ్డారు. జగిత్యాలలో 4500 ఇండ్ల నిర్మాణంలో నా పాత్ర ప్రజలకు తెలుసని కొత్త బస్టాండ్ పెట్రోల్ బంక్ వివాదం విషయంలో జీవన్ రెడ్డి అనుచరులు మున్సిపల్ లో ఉన్నపుడు ఇచ్చిన అనుమతులు కాదా అని నిలదీశారు. గత 10 ఏండ్లు కేసీఆర్ ను తీవ్రంగా విమర్శించి కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేశారని తెలిపారు. ముఖ్యమంత్రినీ నన్ను ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అనడం విడ్డూరంగా ఉందని ఆవేదన చెందారు. వయస్సు పెరిగిన కొద్ది ఇష్టారీతిన మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మెడికల్ కాలేజీ ఏర్పాటులో నా ప్రయత్నం ఉంది. తెలంగాణలో మెడికల్ కాలేజీ ఆసుపత్రి నర్సింగ్ కాలేజీ ఒక దగ్గర ఉన్న ఏకైక జిల్లా జగిత్యాల అని 334 వైద్యులు 366 సిస్టర్ లు 730 పడకల ఆసుపత్రి శాంక్షన్ అయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో 8 నెలలు ఎమ్మెల్సీగా ఉండి మీరు ఏం చేశారని నిలదీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య బండ శంకర్ మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ కొత్త మోహన్ కౌన్సిలర్లు ప్రశాంత్ రావు పిట్ట ధర్మరాజు మన్సూర్ మ్యానపురి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తూట్లు పొడుస్తున్న అవినీతి తిమింగలాలు

**-గొల్లగూడెం మహిళల కన్నీరు అధికారుల జేబుల్లోకి శ్రీనిధి నిధులు**
**-IKP లో కుళ్లు కంపు.. నిద్రపోతున్న యంత్రాంగం**
**-మరో రూ.5.20 లక్షలు స్వాహా.. విచారణ పేరుతో డ్రామా?**
**-మహిళా సంఘాల నిధులు మాయం.. కలెక్టర్ విచారణ తూతూ మంత్రమా**

**టేక్మాల్ తెలంగాణ పత్రిక ఆగస్టు 30**

పేద మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ప్రభుత్వ సంకల్పాన్ని టేక్మాల్ మండల ×ఖూ శాఖలోని కొందరు సిబ్బంది తూట్లు పొడుస్తున్నారు. అమాయక మహిళల కష్టార్జితాన్ని దోచుకుంటున్న వైనం మెదక్ జిల్లాలో తీవ్ర కలకలం రేపుతోంది మెదక్ జిల్లా టేక్మాల్ మండలం గొల్లగూడెం గ్రామంలో మహిళా సంఘాల నిధుల దుర్వినియోగం రోజు రోజుకూ కొత్త కోణాలను ఆవిష్కరిస్తోంది. మొదట రూ.18 లక్షల శ్రీనిధి నిధులగోల్ మాల్ బయటపడగా, తాజా విచారణలో మరో రూ.5,20,395 కుంభకోణం వెలుగుచూడటంతో గ్రామస్తులు భగ్గుమంటున్నారు.

**నిరక్షరాస్యులే టార్గెట్.. దోపిడీ ఎలా జరిగింది?**

గొల్లగూడెం మహిళలు ఎక్కువగా నిరక్షరాస్యులు కావడంతో వారి బలహీనతను కమ్యూనిటీ కోఆర్డినేటర్ (జూా) ఎల్లంపల్లి అంజనేయులు ఆసరాగా చేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గ్రూప్ సభ్యులకు తెలియకుండానే తప్పుడు తీర్మానాలు సృష్టించి, కొందరితో బలవంతంగా సంతకాలు పెట్టించుకుని ఒక్కో గ్రూపుపై భారీగా నిధులు కాజేశారని బాధిత మహిళలు ఆరోపిస్తున్నారు. దీంతో గ్రామ మహిళలు, గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించడంతో శ్రీనిధి జిల్లా అధికారి గంగారం ఆధ్వర్యంలో విచారణ జరిగింది. అవినీతి జరిగిందని తేలినా, కొంత డబ్బు కట్టించడంతోనే సరిపెట్టారని, విచారణ తూతూ మంత్రంగా జరిగిందని గ్రామస్తులు మండిపడ్డారు. దీంతో మళ్లీ జిల్లా ఉన్నతాధికారులను ఆశ్రయించగా మెదక్ జిల్లా కమ్యూనిటీ బేస్డ్ ఆడిటర్ నాగరాజు ఆధ్వర్యంలో మరోసారి విచారణ జరిగింది. ఈ విచారణలోనే మరో కుంభకోణం బట్టబయలైంది.









**రూ.5.20 లక్షలు స్వాహా - లెక్కలతో సహా**

- విజయలక్ష్మి పొదుపు సంఘం: రూ.50,000
- శిరీష పొదుపు సంఘం: రూ.50,000
- నల్ల పోచమ్మ సంఘం: రూ.1,95,000
- వీర హనుమాన్ పొదుపు సంఘం: రూ.67,500
-ఇతర రుణాలు కలిపి మొత్తం: రూ.5,20,395

**అధికారులపై అనుమానాలు.. తెరవెనుక ఎవరు?**

క్షేత్రస్థాయి సిబ్బందిని పర్యవేక్షించాల్సిన పై అధికారులు బాధ్యతను గాలికొదిలేశారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఇక్కడ జజ గా పనిచేసిన ఉద్యోగి అధికార పార్టీ పేరు చెప్పుకుంటూ,జూా తో కుమ్మక్కై ఈ అక్రమాలకు సహకరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేవలం కిందిస్థాయి సిబ్బందే కాకుండా ఈ అవినీతి వెనుక జిల్లాస్థాయి అధికారుల హస్తం కూడా ఉందని గ్రామస్తులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఒక్క గొల్లగూడెంలోనే రూ.23 లక్షలకు పైగా అవినీతి జరిగితే, ఎలకుర్తి, శేరిపల్లి, బర్దీపూర్, పల్వంచ, కోరంపల్లి, కాద్లూర్, శాబాద్ గ్రామాల్లో పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సమగ్ర విచారణ చేస్తే అవినీతి తీవ్రత ఊహిస్తేనే భయమేస్తోందని అంటున్నారు.

**ప్రజల ప్రశ్నలు - కలెక్టర్ గారు సమాధానం చెప్పాలి!**

ఇప్పటివరకు జరిగిన విచారణ ఎంతవరకు వచ్చింది?
దుర్వినియోగమైన మొత్తంలో ఎంత అమౌంట్ కట్టించారు? ఆ అమౌంట్ ఎవరు కడుతున్నారు?
ఈ గ్రూపులపై ఏ లోన్ లేదని చీూజ నోటీసు గ్రూప్ సభ్యులకు ఇచ్చారా?
విచారణ జరుగుతుందా? లేక ముడుపులు ముట్టి తూతూ మంత్రంగా ముగిస్తున్నారా?
మండలాన్ని విడిచిపెట్టకుండా ఏళ్ల తరబడి తమ రాజకీయ అండదండలతో జజ లుగా కొనసాగుతున్న వారిపైనే అనుమానాలు ఉన్నాయని, ఇంత ఫ్రాడ్ జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంపై ప్రజలు మండిపడుతున్నారు. జిల్లా కలెక్టర్ గారు వెంటనే జోక్యం చేసుకుని CBI తరహా లోతైన విచారణ జరిపి బాధిత మహిళలకు న్యాయం చేయాలని గొల్లగూడెం గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## గిన్నిస్ బుక్ లో రికార్డ్ సృష్టించిన సిఐకి ఘన సన్మానం





**కామారెడ్డి ,ఆగస్టు 30, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం దేమికలాన్ గ్రామానికి చెందిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.మహేష్ ను గ్రామస్తులు, మిత్ర బృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కామారెడ్డి పట్టణం లో వశిష్ట కాలేజీలో అభినందన సభ నిర్వహించారు. తాడ్వాయి మండలం దేమి కలాన్ గ్రామస్తులు, చిన్న నాటి మిత్రులు, క్లాస్ మేట్స్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఇటీవల సాహసోపేత బైక్ యాత్రలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ చోటు సాధించారు. లడక్ లో 2,100 కిలోమీటర్లు ప్రయాణించి ఎత్తయిన రహదారి ఉమ్లింగ్ పాస్ను విజయవంతంగా అధిగమించిన విషయాలు వివరించారు. ఎత్తయిన రహదారి ఉమ్లింగ్ పాస్ను కఠినంగా 7రోజుల పాటు చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా దేమికలానకు చెందిన గ్రామస్తులు, యువకులు, చిన్న నాటి మిత్రులు, డిగ్రీ క్లాస్ మేట్స్ పాల్గొని సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మాజీ ఎంపిపి రాజు, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంగల వెంకట్, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కరీంనగర్ క్రికెట్ స్టేడియం ను సందర్శించిన మాజీ క్రికెటర్ అంబటి రాయుడు





**కరీంనగర్ తెలంగాణ పత్రిక ప్రతినిది ఆగస్టు 30**

ఈరోజు మాజీ క్రికెటర్ అంబటి రాయుడు గారు కరీంనగర్ అల్గునూర్ ఎయిత్ డివిజన్ లో హెచ్ సి ఏ ఆధ్వర్యంలో నిర్మించిన క్రికెట్ స్టేడియం ను సందర్శించడం జరిగినది ఈ స్టేడియం చాలా అద్భుతంగా ఉంది ఇలాంటి స్టేడియం మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో దాదాపుగా 10 ఎకరాల ల్యాండ్ లో ప్రతి జిల్లాలో క్రికెట్ స్టేడియం ను నిర్మించి క్రికెట్ క్రీడాకారులను గవర్నమెంట్ ప్రోత్సహించాలని అన్నారు. అంబటి రాయుడు గారు క్రికెట్ ఆడే క్రీడాకారులను ప్రతిభ ఆధారంగా సెలక్షన్స్ చేయాలని సూచించారు సెలక్షన్ కమిటీ ఇంతకుముందు లాగా కాకుండా సెలక్షన్ చేసేటప్పుడు పారదర్శకంగా ఉండాలని సూచించడం జరిగింది సెలక్షన్స్ కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం క్రికెట్ అసోసియేషన్ ను ప్రోత్సహించాలని కోరారు ఈ గ్రౌండ్ మాదిరిగానే ప్రతి జిల్లాలో దీన్ని ఆదర్శంగా తీసుకొని అద్భుతమైన గ్రౌండ్లో నిర్మించుకోవాలని సూచించడం జరిగింది కరీంనగర్ క్రికెట్ అసోసియేషన్ పాల్గొనడం జరిగింది.

## రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలను ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు తీగల తిరుమల గౌడ్



**కామారెడ్డి ,ఆగస్టు 30, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని గడికోటలో ఆదివారం రాష్ట్రస్థాయి ఆర్చరీ క్రీడ పోటీలను ఆర్చరీ జిల్లా అధ్యక్షుడు తీగల తిరుమల గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని బాన్సువాడ బోధన్ కామారెడ్డి నిజామాబాద్ అండర్ 20 సెలక్షన్స్ రాష్ట్రస్థాయి ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం కోచ్ ప్రతాప్ దాస్ మాట్లాడుతూ ప్రతి విభాగానికి 6 చొప్పున మూడు విభాగాలు ఉంటాయన్నారు. ఇండియన్ వార్, రికరువు, కాంపౌండ్ లో భాగంగా బాలికలు ఆరు బాలురు ఆరు క్రీడాకారుల చొప్పున సెలక్షన్స్ ఉంటాయన్నారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన క్రీడాకారులు దేశస్థాయిలో నిర్వహించే క్రీడలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో కోచ్ లు రవీందర్, పీరియా నాయక్, పిన్నం రామచంద్రం, ముదాం శివ శంకర్, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 50 మంది ఆర్చరీ క్రీడాకారులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగ కో కన్వీనర్ గా ప్రీతి జైన్



కామారెడ్డి, ఆగస్టు 30, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్ రాంచందర్ రావు ఆదేశాల మేరకు బీజేపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగ కన్వీనర్ రాజమౌళి గౌడ్ సాంస్కృతిక విభాగం (కల్చరల్ సెల్) రాష్ట్ర కమిటీ నీ ప్రకటించడం జరిగింది. కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన 44 వ వార్డు కౌన్సిలర్ ప్రీతి జైన్ రాష్ట్ర కో కన్వీనర్ గా నియమితులు కావడం జరిగింది. ఈ సందర్భంగా ప్రీతి జైన్ మాట్లాడుతూ తనను రాష్ట్ర కో కన్వీనర్ గా నియమించడానికి తన పై నమ్మకం ఉంచిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కి, జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, బీజేపీ పటిష్టతకు తన వంతు కృషి చేస్తానని, భారతీయ సంస్కృతి సంప్రదాయాలు నేటి తరానికి అర్థం అయ్యేలా వివరించడంలో పార్టీ పెద్దలతో కలిసి పని చేస్తానని అన్నారు.

# సెప్టెంబర్ 10 వ తేదీ వరకు ఉచిత రేషన్ బియ్యం పంపిణీ పొడగింపు చేయాలని డిమాండ్




కరీంనగర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ఆగస్టు 30

ఆగస్టు నెలలో ఎక్కువ రోజులు ప్రభుత్వ సెలవులు ఇతర కారణాలు పండుగలు ఉన్న సందర్భంగా ప్రజలు ఉచిత రేషన్ బియ్యం తీసుకోలేకపోవడం జరుగుతుంది కావున ఉచిత రేషన్ బియ్యం సరఫరా తేదీ సెప్టెంబర్ 10 వ తారీకు వరకు పోడగించాలని తెలంగాణ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివారాజ్ గారు డిమాండ్ చేయడం జరిగింది ముఖ్యంగా రోజువారి కూలీలు పేద కుటుంబాలు రేషన్ బియ్యం పైనే ఆధారపడి జీవిస్తున్నందున బియ్యం అందకపోవడం వారి కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు ప్రభుత్వ సెలవుల కారణంగా రేషన్ దుకాణాలు సక్రమంగా పనిచేయక పోవడం వల్ల దాని ప్రభావం పేదలపై పడకూడదని కుతాటి శివరాజ్ అన్నారు ప్రతి అర్హులైన రేషన్ కార్డు దారికి బియ్యం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు రేషన్ బియ్యం పేదలకు పరిపాలన కారణాలు ప్రభుత్వ సెలవులు వల్ల పేదలు తమ అక్కును కోల్పోకూడదనీ సెప్టెంబర్ 10 వరకు పొడిగిస్తే బియ్యం అందుకోకపోయినా నిరుపేద కుటుంబాలకు న్యాయం జరుగుతుంది అని శివరాజ్ అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి బియ్యం అందాల ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం రేషన్ బియ్యం పంపిణీ జరుగును సెప్టెంబర్ 10 వరకు పొడగించాలని కుతాడి శివరాజ్ ప్రభుత్వాన్ని కోరారు

# సన్నబియ్యం పథకంలో నాణ్యత లోపం

**-అన్నం తినని విద్యార్థులు**

కామారెడ్డి , ఆగస్టు 30, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం పథకంలో నాణ్యత లోపం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. పేద విద్యార్థులకు, చిన్నారులకు నాణ్యమైన భోజనం పెట్టాలన్న ప్రభుత్వ లక్ష్యానికి క్షేత్రస్థాయిలో తూట్లు పడుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ నాసిరకం బియ్యం సరఫరా అవుతుండటం చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. జిల్లాలోని పలు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, వసతి గృహాలు, అంగన్‌వాడీ



కేంద్రాలకు సరఫరా చేస్తున్న బియ్యంలో అధికశాతం నూకలు, పురుగులు, రాళ్లు ఉంటున్నట్లు విద్యార్థులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఆరోపిస్తున్నారు. సరఫరా అవుతున్న బస్తాల్లో నూకలు, పురుగులు, చిన్న చిన్న రాళ్లు, తాలు ఉంటున్నాయని లబ్ధిదారులు వాపోతున్నారు. బస్తాలు విప్పగానే దుర్వాసన వస్తోందని, బియ్యం కడిగే సమయంలోనే ఎక్కువగా నూకలు తేలుతున్నాయని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బియ్యంలో పురుగులను ఏరలేక మహిళా సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాణ్యత లేని బియ్యంతో వండిన అన్నం దొడ్డుగా, ముద్దగా మారుతుండడం తో అంగన్ వాడీల్లో చిన్నారులు, పాఠశాలల్లో విద్యార్థులు తినేందుకు ఇబ్బంది పడుతున్నారు. అన్నం రుచి లేకపోవడంతో చాలామంది విద్యార్థులు మధ్యాహ్న భోజనాన్ని మానేస్తున్న పరిస్థితి నెలకొంది. దీంతో మధ్యాహ్న భోజన పథకం లక్ష్యశీ నెరవేరడం లేదు. అధికారులు రేషన్ కార్డులకు నాణ్యత గల సన్న బియ్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# పత్రికా విలేఖరి అయ్యుండి.. వ్యవస్థకే తూట్లు పొడుస్తున్న వైనం!

**-అనుమతులకు విరుద్ధంగా అదనపు అంతస్తుల నిర్మాణం.. అక్రమ నిర్మాణానికి అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు**

**-నల్లగండ్ల హుడా లేఅవుట్‌లో ప్లాట్ నంబర్ 7-1- 301, ఎల్‌ఐజీ, వ్యవహారంపై అధికారుల మౌనం ఎందుకు?**

**-నిబంధనలు కాపాడాల్సిన వారే ఉల్లంఘనలకు మద్దతిస్తే.. సామాన్యుడి పరిస్థితి ఏమిటి?**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆగస్టు 30 : (తెలంగాణ పత్రిక)





నిబంధనలు పాటించాలని ప్రజలకు సూచించాల్సిన వ్యక్తులే నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు వస్తే.. అది కేవలం ఒక నిర్మాణానికి సంబంధించిన వివాదంగా మిగిలిపోదు. వ్యవస్థలోని బాధ్యత, పారదర్శకత, అధికారుల పనితీరుపైనే అనేక ప్రశ్నలు తలెత్తుతాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని జీహెచ్‌ఎంసీ సర్కిల్--49లోని నల్లగండ్ల హుడా లేఅవుట్‌లో ప్లాట్ నంబర్ 7-1- 301, ఎల్‌ఐజీ, కు సంబంధించిన నిర్మాణ వ్యవహారం ప్రస్తుతం ఇలాంటి అనేక ప్రశ్నలకు కేంద్రంగా మారింది. స్థానికుల ఆరోపణల ప్రకారం.. సదరు ప్లాట్‌లో మంజూరైన నిర్మాణ అనుమతులకు విరుద్ధంగా అదనపు అంతస్తులతో నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నట్లు ఫిర్యాదులు, అభ్యంతరాలు వ్యక్తమవుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదన్నది ప్రశ్నార్థకంగా మారింది. అనుమతులు ఎన్ని? నిర్మాణం ఎన్ని అంతస్తులు? ప్లాట్ నంబర్ 7-1- 301, ఎల్‌ఐజీ,కు సంబంధించి వాస్తవంగా ఏ మేరకు నిర్మాణానికి అనుమతి మంజూరైంది? మంజూరైన అనుమతుల ప్రకారం ఎన్ని అంతస్తులు నిర్మించాల్సి ఉంది? ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న అంతస్తుల సంఖ్య ఎంత? అదనపు అంతస్తులకు సంబంధించి సవరించిన అనుమతులు ఏమైనా ఉన్నాయా? ఉంటే వాటి వివరాలు ఏమిటి? అనే అంశాలను అధికారులు బహిర్గతం చేయాల్సిన అవసరం ఉంది. అనుమతులు ఒకలా.. నిర్మాణం మరోలా ఉంటే దానిని అక్రమ నిర్మాణంగా పరిగణించాలా? లేదా ఎవరి ఒత్తిడి వల్లనైనా చూసీచూడనట్లు వ్యవహరించాలా? అన్న ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి. విలేఖరి పాత్రపైనా ఆరోపణలు ఇదిలా ఉండగా, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాల్సిన పత్రికా విలేఖరి సైతం ఈ నిర్మాణ వ్యవహారంలో సంబంధిత నిర్మాణదారులకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు మరింత సంచలనం రేపుతున్నాయి. పత్రికా రంగం ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంగా భావించబడుతుంది. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, అక్రమాలు జరిగితే వాటిని ప్రశ్నించడం, నిబంధనల ఉల్లంఘనలను వెలుగులోకి తేవడం విలేఖరి బాధ్యత. అలాంటి వృత్తిలో ఉన్న వ్యక్తిపైనే అక్రమ నిర్మాణానికి మద్దతు ఇస్తున్నారనే ఆరోపణలు రావడం పట్ల స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణల్లో వాస్తవం ఎంత? నిజంగా సదరు విలేఖరి అక్రమ నిర్మాణానికి మద్దతు ఇచ్చారా? లేక వ్యక్తిగత వివాదాన్ని అక్రమ నిర్మాణంగా చిత్రీకరిస్తున్నారా? అన్న విషయాన్ని కూడా సంబంధిత అధికారులు, నిర్మాణదారులు స్పష్టంగా వెల్లడించాల్సిన అవసరం ఉంది. అధికారుల మౌనం వెనుక కారణమేంటి? అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత జీహెచ్‌ఎంసీ అధికారులపై ఉంది. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతుంటే నోటీసులు జారీ చేయడం, పనులు నిలిపివేయించడం, అవసరమైతే చట్టపరమైన చర్యలు చేపట్టడం అధికారుల విధి. మరి ప్లాట్ నంబర్ 7-1- 301, ఎల్ఐజీ, విషయంలో అధికారులు స్థల పరిశీలన చేశారా? నిర్మాణ అనుమతులను పరిశీలించారా? అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం ఉన్నట్లు గుర్తించారా? గుర్తించి ఉంటే ఇప్పటివరకు తీసుకున్న చర్యలు ఏమిటి? నోటీసులు జారీ చేశారా? నిర్మాణ పనులు నిలిపివేశారా? అన్న ప్రశ్నలకు సమాధానాలు కావాలి. చట్టం ముందు అందరూ సమానమే అయితే.. పత్రికా విలేఖరి అయినా, రాజకీయంగా పలుకుబడి ఉన్న వ్యక్తి అయినా, నిర్మాణదారుడైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవనే సందేశాన్ని అధికారులు ఇవ్వాల్సిందే.

**సామాన్యుడికో న్యాయం.. పలుకుబడి ఉన్నవారికో మరో న్యాయమా?**

సాధారణ పౌరుడు చిన్నపాటి నిర్మాణం చేపట్టినా అనుమతులు, నిబంధనలు, పన్నులు, పత్రాల పేరుతో అనేక దశల్లో అధికారులను సంప్రదించాల్సి వస్తోంది. మరి ఒకవైపు అనుమతులకు విరుద్ధంగా పెద్ద నిర్మాణం జరుగుతుందని ఆరోపణలు వస్తున్నప్పటికీ అధికారులు స్పందించకపోతే.. సామాన్య ప్రజల్లో ప్రభుత్వ వ్యవస్థపై నమ్మకం ఎలా నిలుస్తుంది? అందరికీ ఒకే చట్టం.. ఒకే నిబంధన.. ఒకే విధమైన చర్య ఉండాల్సిందే. లేకపోతే అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలనే ప్రభుత్వ లక్ష్యం ప్రశ్నార్థకంగా మారుతుంది. విచారణ జరిపి నిజానిజాలు తేల్చాలి ఈ వ్యవహారంపై జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ప్లాట్ నంబర్ 7-1- 301, ఎల్‌ఐజీ,లోని నిర్మాణంపై స్థల పరిశీలన, అనుమతి పత్రాల పరిశీలన, నిర్మాణ అనుమతులతో ప్రస్తుత నిర్మాణాన్ని సరిపోల్చడం వంటి అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమంగా నిర్మించిన అంతస్తులపై నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా, పత్రికా విలేఖరి అక్రమ నిర్మాణానికి అండగా నిలుస్తున్నారనే ఆరోపణల్లో వాస్తవం ఉంటే దానిపైనా సంబంధిత పత్రికా సంస్థ, జర్నలిస్టు సంఘాలు విచారణ జరిపి నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు. అక్రమ నిర్మాణం ఎవరిదైనా.. అండగా నిలిచేది ఎవరిదైనా.. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే చర్యలు తప్పవు. అధికారుల మౌనం మాత్రం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. ప్లాట్ నంబర్ 7-1- 301, ఎల్‌ఐజీ, వ్యవహారంలో అసలు నిజం ఏమిటో అధికారుల సమగ్ర విచారణతోనే తేలాల్సి ఉంది..

# ప్రధాని నరేంద్ర మోదీ 137వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షణ

ఓదెల ఆగస్టు 30 తెలంగాణ పత్రిక

ఓదెల మండలంలోని భారత ప్రధాని నరేంద్ర మోడీ 137 వ మనకి బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ దేశ ప్రజల గురించి మరియు దేశ సమగ్రత గురించి చాలా చక్కగా ప్రజలకు వివరించారు మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ఏ ప్రధాని చేయని విధంగా మన దేశం కోసం ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న నరేంద్ర మోడీ .కి ప్రత్యేక కృతజ్ఞతలు ఓదెల మండల శాఖ తరపున తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ. కొలనూర్, తీర్థాల కుమారస్వామి, మెరుగు సారంగం, రామినేని రాజేంద్రప్రసాద్, రాచర్ల అశోకు తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు



# మొద్దులగూడెంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

-ప్రజల సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

తెలంగాణ పత్రిక దమ్మపేట, ఆగస్టు 30

దమ్మపేట మండలం మొద్దులగూడెం ఎస్సీ కాలనీలో గత రెండు రోజులుగా నెలకొన్న తాగునీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం లభించింది. కాలనీవాసులు ఎదుర్కొంటున్న నీటి సమస్యను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యుడు జారే ఆదినారాయణ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ఇబ్బందులను తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి కాలనీలో కొత్త బోరుబావి మంజూరు చేయించారు. అనంతరం బోరుబావి పనులు చేపట్టి తాగునీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో రెండు రోజులుగా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులకు



ఊరట లభించింది. ప్రజలకు ఎదురయ్యే సమస్య చిన్నదైనా, పెద్దదైనా వెంటనే స్పందించి పరిష్కరించేందుకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కృషి చేస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. ప్రజా సమస్యలను తన దృష్టికి వచ్చిన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపుతున్న ఎమ్మెల్యేకు



మొద్దులగూడెం ఎస్సీ కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యాంశాలు మొద్దులగూడెం ఎస్సీ కాలనీలో తాగునీటి ఎద్దడికి పరిష్కారం ప్రజల ఫిర్యాదుపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కొత్త బోరుబావి మంజూరు చేసి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు

# అన్ని వర్గాల ఐక్యమత్యంతోనే రాజ్యాధికారం సాధ్యం

-ఐక్య ఉద్యమాలతో బీసీలు రాజకీయంగా ఎదగాలి

-డాక్టర్ కూరపాటి రమేష్

పాలకుర్తి/తొర్రూర్) తెలంగాణ పత్రిక (ప్రతినిధి పున్నం సారయ్య

భారతదేశంలోనే 80 శాతానికి పైగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలు ఐక్యంగా ఉండి రాజ్యాధికారం సాధించాలని కూరపాటి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కురపాటి రమేష్ అన్నారు. ఆదివార తొర్రూరు లో జేఏసీ ఆహ్వాన కన్వీనర్ అనపురం వెంకన్న గౌడ్ అధ్యక్షతన, తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా వివిధ బీసీ సంఘాల ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు ఐక్య సమావేశ బీసీ దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్ హాజరు కావడం జరిగినది. ఈ వేదిక బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ఆధ్వర్యంలో సబ్బండ కులాల ఐక్యవేదిక నాయకుల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ మండలాల నుండి గ్రామాల నుండి వివిధ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కుల సంఘ నాయకులందరూ



పాల్గొన్నారు వచ్చే సెప్టెంబర్ నెలలో జరగబోయే బీసీ రాజ్యాధికార సంకల్ప సభను దిగ్విజయం చేయుట కొరకు సన్నాక సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ ప్రతి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలందరూ 90 శాతం కలిగిన వారు ఒకే భావజాలాన్ని కలిగి ఉండి ఏకతాటిపై ఉండి నిర్మాణం చేసినట్లయితే భవిష్యత్తులో బీసీల బహుజనుల రాజ్యాధికారము సహకారం అవుతుందన్నారు. మనమెంతో మనకంత వాటాను భవిష్యత్తులో అన్ని స్థాయిలలో తీసుకునే అవకాశం ఉంటుందని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో, ప్రభుత్వ విద్యావ్యవస్థ లు, హాస్పిటల్స్ వైద్య రంగాలు సంక్షేమ రంగాలలో అసమానతలు అన్ని రకాలుగా నిర్వీర్యమైపోయాయని బడుగు బలహీన వర్గాల బహుజనులకు అందుబాటులో లేవని, పాలకుర్తి నియోజకవర్గం గత స్వాతంత్రం నుండి అగ్రవర్ణాల చేతిలోనే ఉండి వారి ఆధీనంలోనే అణచివేత ధోరణితో బిసి బహుజన్ లను ఎదగా నివ్వకుండా వారు చెప్పు చేతుల్లోనే ఉంచుకుంటూ అందర్నీ బానిసలుగా రాజకీయ చైతన్యం లేకుండా చేశారని వాపోయారు. ఈ కార్యక్రమంలో బండి పుల్లయ్య ఎక్స్ ఎమ్మెల్యే బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య చైర్మన్ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా దామార ఉపేందర్ తెలంగాణ ఉద్యమకారుడు ప్రవీణ్ రాజ్. చామకూర్ ఐలయ్య, సిరి స్వచ్ఛంద సంస్థ శ్రీనివాస్, దళిత నాయకుడు అయిలయ్య, కోట వెంకటేశ్వర్లు, రాంపాక సుధాకర్, దొనకల్ ఐలయ్య, రాయిశెట్టి ఉపేందర్ లతోపాటు మండలాల నుండి బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ.. వన దుర్గమ్మ.. చల్లంగా చూడమ్మా

-వన దుర్గమ్మను దర్శించి తరించిన రించిన భక్తజనం..

-తీరొక్క మొక్కులు చెల్లించుకున్న భక్తులు

-మంజీరాలోపుణ్యస్నానాలు ఆచరించి అమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు

-వన దుర్గమ్మ నామస్మరణతో మార్మోగిన ఏడుపాయల క్షేత్రం

పాపన్నపేట, ప్రతినిధి ఆగస్టు 30:(తెలంగాణ పత్రిక)

ఎటు చూసినా జనమే జనం.. అందరిలో భక్తి భావం.. ఆధ్యాత్మిక వాతావరణం ఆలయం చుట్టూ పచ్చని చెట్లు గల గల పారే గంగమ్మ పరవళ్ళు.. ప్రకృతి ఒడిలో సేద తీరుతున్నామనిపించే వాతావరణం.. ఇది ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గామాత క్షేత్రం ఆదివారం వారాంతపు సెలవు రోజు కావడంతో



ఏడుపాయల భక్తులతో జనసంద్రమైంది. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసాయి. ఆలయ అర్చకులు వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వన దుర్గమ్మ దర్శనం కల్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యాం, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నది పాయలో పుణ్యస్నానాలు ఆచరించి వన దుర్గాదేవి దర్శనానికి భక్తులు బారులు తీరారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుల మధ్య బోనాలు, ఓడిబియ్యం సమర్పించారు మరికొందరు భక్తులు తలానీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. చల్లంగా చూడమ్మా.. వన దుర్గమ్మ తల్లి అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాటు చేశారు.

# కార్మికుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి గ్యానం సారయ్య

-ఘనంగా నివాళులర్పించిన సిపిఐ (ఎం)పార్టీ

వెంకటాపురం. (.నూగురు) ఆగస్టు 30. తెలంగాణ పత్రిక

కార్మికుల హక్కుల కోసం హాలో పెరుగని పోరాటం చేసిన వ్యక్తి గ్యానం సారయ్య అని ఆయన ఆశయ సాధన కోసం కార్మికులు కర్షకులు. గిరిజన గిరిజనేతర సమస్యలపై పోరాటాలు చేయడమే సారయ్యకు మీరిచ్చే ఘనమైన నివాళి అని సిపిఐ (ఎం ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి శ్రీను. అధ్యక్షతన గ్యానం. సారయ్య ఐదవ వర్ధంతి సభ నిర్వహించారు. తొలిత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జి నాగయ్య మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం వెంకటాపురం మండలంలో సిపిఐ(ఎం ). పార్టీ ఎదుగుదలకు దశబ్దాలుగా గ్యానం. సారయ్య పోరాడారు అని గుర్తు చేశారు. తన నివాస గృహాన్ని పార్టీ కార్యాలయంగా మార్చుకున్నారని తెలిపారు. ఎక్కడ పేదల సమస్యలు వచ్చిన అక్కడ సారయ్య పోరాడారని అని అన్నారు. ఆయ న ముందు పార్టీ కార్యకర్తగా చేరి అంచల




ంచెలుగా ఎదిగి పలు పోరాటాలకు నాయకత్వం వహించారని. పదవుల కోసం ఎన్నడూ ఆశించ లేదని పేర్కొన్నారు. భూమికోసం పేదల గూడు కోసం పలు పోరాటాలకు న్యాయకత్వం వహించిన గ్యానం సారయ్యకు సొంత ఇంటి స్థలం కూడా లేకపోవడం ఆయన నిస్వార్థానికి నిలువెత్తు సాక్ష్యం సారయ్య అని అన్నారు. వెంకటా పురం మండలంలో పార్టీని బలోపేతం చేయ డమే సారయ్యకు ఇచ్చే ఘనమైన నివాళి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ



సభ్యులు కృష్ణారెడ్డి. పార్టీ జిల్లా కార్యదర్శి బి.రెడ్డి సాంబశివ. నాయకులు తుమ్మల వెంకటరెడ్డి. మండల కార్యదర్శి. గ్యానం వాసు. జిల్లా కమిటీ సభ్యులు వంక రాములు. చారి. కొప్పుల రఘుపతి. జజ్జరి దామోదర్. దేవయ్య. బచ్చల కృష్ణ బాబు. యశోద. నాయకులు గుర్రం పుల్లారావు. సర్పంచ్ కోర్స నరసింహారావు. సోలం రంగయ్య. పరిష్క కృష్ణ. తోట నాగేశ్వరరావు. రౌతు నరసింహారావు. మాణిక్యం. నాగేష్. మల్లయ్య. సుహాసిని. నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## సమానత్వం సామాజిక న్యాయం స్వేచ్ఛను దేశ ప్రజలకు అందించిన మహనీయుడు డా: బీ.ఆర్ అంబేద్కర్

-ప్రముఖ విద్యావేత్త కంది కైలాసం



జగిత్యాల, ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ డిక్కీ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహించే అంబేద్కర్ స్మరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి అతిథిగా ప్రముఖ విద్యావేత్త కంది కైలాసం పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ దళిత బహుజన వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. సమానత్వం స్వేచ్ఛ సామాజిక న్యాయం వంటి విలువలను దేశ ప్రజలకు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. డిక్కీ జిల్లా కో-ఆర్డినేటర్ నల్ల శ్యామ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరి అశోక్ కుమార్ కంటే అంజయ్య కంది శివకుమార్ మూలస్తం శివ కుమార్ గంటె శ్రీనివాస్ మేనేని రవిందర్ రావు కాంతరావు చిత్తారి ప్రభాకర్ సంకె మహేష్ దుమాల గంగాధర్ గాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ మాస శోభ.. వైభవంగా పోచమ్మ తల్లి బోనాలు

-భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాల సమర్పణం

-అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళా భక్తులు



ఆత్మకూరు: ఆగస్టు 30, (తెలంగాణ పత్రిక):

శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ఆత్మకూరు మండల కేంద్రంలోని తూర్పు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాలను మహిళా భక్తులు బోనం ఎత్తుకొని ఉత్సవాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. శ్రావణ మాస పవిత్రతను ప్రతిబింబించేలా మహిళా భక్తులు సంప్రదాయబద్ధంగా బోనాలు సిద్ధం చేసి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు అమ్మవారిని దర్శించుకుని కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, పాడిపంటలు సమృద్ధిగా ప్రసాదించాలని ప్రార్థించారు. భక్తుల ఆధ్యాత్మిక చింతన, అమ్మవారి నామస్మరణతో ఆలయ పరిసరాలు భక్తిమయంగా మారాయి. పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో తోట రమ మహేందర్‌తో పాటు మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు, కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు, మహిళా భక్తులు, సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేసి ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## మిర్యాలగూడ లో నూతనంగా ఆర్ ఎస్ వి వెంచర్ భూమి పూజ... ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 30:(తెలంగాణ పత్రిక):-





మిర్యాలగూడ పట్టణంలో నూతనంగా ప్రారంభించిన ఆర్ ఎస్ వి వెంచర్ భూమి పూజ మరియు పునాది కార్యక్రమంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపాటి నవీన్ కుమార్, ప్రముఖ వ్యాపార వేత్త ఆర్ ఎస్ వి వెంచర్ నిర్వాహకులు రంగా శ్రీధర్ పాల్గొన్నారు. స్థానిక నాయకులు నిర్వాహకులు మరియు అభిమానులతో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ శాస్త్రోక్తంగా కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ?మిర్యాలగూడ పరిధిలో రియల్ ఎస్టేట్ మరియు మౌలిక వసతుల విస్తరణ ద్వారా పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతుందని, కొనుగోలుదారులకు నాణ్యమైన సదుపాయాలు అందించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెంచర్ నిర్వాహకులు స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# సెప్టెంబర్ 6న ఘనంగా గౌడ కులస్తుల వనం ముత్యాలమ్మ పండుగ

-పాత ఎస్పీ ఆఫీస్ నందు గల వనం ముత్యాలమ్మ అమ్మవారి పండుగను సెప్టెంబర్ 6న నిర్వహించనున్నట్టు ప్రకటించిన కుల సంఘ పెద్దలు



తెలంగాణ పత్రిక, సూర్యాపేట, ఆగస్టు 30

పాత ఎస్పీ ఆఫీస్ సూర్యాపేట నందు గల వనం ముత్యాలమ్మ అమ్మవారి పండుగను సెప్టెంబర్ 6 నాడు ఆదివారం గా డిక్లేర్ చేయడం జరిగింది. కుల సంఘం సభ్యుల మధ్య సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని తేదీని ప్రకటించడం జరిగింది. 5 సెప్టెంబర్ శనివారం నాడు అమ్మవారి దగ్గర తోరణపాకు కట్టడం కార్యక్రమం సాయంత్రం 5 గంటలకు తర్వాత ఉంటుంది. ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా పిలుపునిచ్చారు. కుల వృత్తిదారులతోపాటు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, వివిధ ప్రైవేట్ రంగాలలో పనిచేస్తున్న మన కుల సభ్యులు అందరూ బోనాలు సమర్పించి అమ్మవారి కృపకు ప్రాప్తులు కాగలరని కోరినారు. ఇట్టి కార్యక్రమానికి గౌడ సభ్యులు బోనాలు ముత్యాలమ్మ అమ్మవారికి సమర్పించి అమ్మవారి కృపకు ప్రాప్తులు కాగలరని కుల పెద్ద మనుషులు కోరినారు. ఇట్టి కార్యక్రమంలో గౌడ కుల పెద్ద మనుషులు ఏలుగురి గోవింద్, గుణగంటి కృష్ణ, బొమ్మగాని మారయ్య, కప్పల శశిరేఖ మరియు గౌడకుల సభ్యులు పాల్గొనటం జరిగింది.

# రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ జి.ప్రభాకర్ రెడ్డి పదవీ విరమణ

-సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనది..... బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్



మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 30:(తెలంగాణ పత్రిక):-

తల్లిదండ్రులు జన్మనిస్తే గురువు జ్ఞానాన్ని అందించి మన జీవితానికి సరైన మార్గం చూపించి మనం ఎలా బతకాలో ఎవరితో ఏ విధంగా ఉండాలో దిశా దశ చూపిస్తారని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని నాగార్జున జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో గతంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులుగా పనిచేసిన డాక్టర్ గుర్రం ప్రభాకర్ రెడ్డి హైద్రాబాద్ లోని మీర్ పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పూర్వ విద్యార్థులు పాల్గొని పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగ విరమణ అనేది ముగింపు కాదని కొత్త అధ్యాయానికి నాంది అన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఎంతోమంది విద్యార్థుల జీవితాలను డాక్టర్ గుర్రం ప్రభాకర్ రెడ్డి కి దక్కుతుందని లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జున కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి, న్యాయవాది బట్టు వెంకటేశ్వర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్, దాసరాజు నాగేశ్వరరావు, రమేష్ ముదిరాజ్, మంద శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీ బోనాల మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి// ఆగస్టు 30:(తెలంగాణ పత్రిక):-



శ్రావణమాస బోనాల మహోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీలో నిర్వహించిన బోనాల వేడుకల్లో మిర్యాల గూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, నియోజకవర్గంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. అనంతరం స్థానిక ప్రజలు, మహిళలు, భక్తులతో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొని వారిని ఆత్మీయంగా పలకరించారు. శ్రావణమాస బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, మన ఆచారాలు, సంప్రదాయాలను భావితరాలకు అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, మహిళలు, భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట రెడ్డి సంఘం అధ్యక్షుడిగా ఉమ్మెంతల మహిపాల్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

ఇల్లంతకుంట, ఆగస్టు 30 తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల రాజాబహదూర్ వెంకట్రాంరెడ్డి రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కార్యవర్గ సభ్యులు కంకణాల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి హాజరయ్యారు. సంఘ సభ్యుల ఆమోదంతో అధ్యక్షుడిగా ఉమ్మెంతల మహిపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా గడ్డం రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా చిలువేరు సంతోష్ రెడ్డి, పారుపల్లి దేవేందర్ రెడ్డి, భూంపెల్లి రవీందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా కంది శ్రీనివాస్ రెడ్డి, కేతిరెడ్డి మల్లారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కోశాధికారిగా అయ్యన్నగారి హరికృష్ణ రెడ్డి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా పందుగ ఎల్లారెడ్డి, బోద కమలాకర్ రెడ్డి, సంజీవ రెడ్డి, రవీందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. సంఘ అభివృద్ధికి సమష్టిగా కృషి చేసి జిల్లాలోనే ఇల్లంతకుంట మండల సంఘాన్ని మొదటి స్థానంలో నిలపాలని సూచించారు. సెప్టెంబర్ 8న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న నిరసన ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నూతన అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘ భవన నిర్మాణానికి తన వంతుగా రూ.10 లక్షల విరాళం అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుంకుంట రాజేందర్ రెడ్డి, కట్ట నరసింహా రెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్షులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అటవీ అధికారుల చర్యపై బీజేపీ నేతల ఆగ్రహం

-ఇల్లు కోల్పోయిన గిరిజన కుటుంబానికి న్యాయం చేయాలి: భండారి శాంతికుమార్

బొంరాస్‌పేట్ (తెలంగాణ పత్రిక):



కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్‌పేట్ మండలం ఊరేంకి తండాలో అటవీ ప్రాంతంలో నిర్మించిన ఇంటిని అటవీ అధికారులు కూల్చివేసిన ఘటనపై బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు భండారి శాంతికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటిని కోల్పోయి ప్రస్తుతం గుడిసెలో జీవనం సాగిస్తున్న బాధిత గిరిజన కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. కూల్చివేసిన ఇంటి ప్రాంతాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భండారి శాంతికుమార్ మాట్లాడుతూ.. ఊరేంకి తండాలో అటవీ ప్రాంతంలో సుమారు 60 ఇళ్లు ఉన్నాయని, అయితే పేద గిరిజన కుటుంబం నిర్మించుకున్న ఇంటిని అధికారులు కూల్చివేయడం బాధాకరమన్నారు. కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న నిరుపేద కుటుంబం అప్పులు చేసి నిర్మించుకున్న ఇంటిని కోల్పోయి గుడిసెలో నివసించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అటవీ ప్రాంతంలో ఇళ్ల విషయంలో నిబంధనలు ఉంటే వాటిని అందరికీ సమానంగా అమలు చేయాలని, ఒక్క కుటుంబంపై మాత్రమే చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. ఇంటిని కూల్చివేయడంతో బాధిత కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని, ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలం కేటాయించి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేద గిరిజన కుటుంబం గుడిసెలోనే జీవించే పరిస్థితి రాకుండా తాత్కాలిక నివాస సదుపాయంతో పాటు అవసరమైన సహాయం అందించాలని కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీజేపీ అండగా ఉంటుందని, ప్రభుత్వం స్పందించకపోతే ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేస్తామని భండారి శాంతికుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షుడు మదన్, బాబయ్య నాయుడు, మండల అధ్యక్షుడు ఉప్పరి, జగదీశ్వర్ సాగర్, సతీష్, శ్రీకాంత్, బలరాం తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొంరాస్‌పేట్‌లో బీజేపీ కార్యకర్తలతో 'మన్ కీ బాత్' వీక్షణ

-బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి: భండారి శాంతికుమార్

బొంరాస్‌పేట్(తెలంగాణ పత్రిక):



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని 188వ బూత్ కార్యకర్తలతో కలిసి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భండారి శాంతికుమార్ వీక్షించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రజలను ప్రభావితం చేస్తున్న వివిధ అంశాలు, సామాజిక కార్యక్రమాలు, వినూత్న ఆలోచనలు, విజయగాథలను 'మన్ కీ బాత్' ద్వారా ప్రధాని ప్రజలకు పరిచయం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా భండారి శాంతికుమార్ మాట్లాడుతూ.. 'మన్ కీ బాత్' కార్యక్రమం ప్రజలకు స్ఫూర్తినిస్తూ సమాజంలో మంచి మార్పు తీసుకొస్తున్న వ్యక్తులు, సంస్థల సేవలను దేశవ్యాప్తంగా పరిచయం చేస్తోందన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే దేశ అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు. స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు 'వోకల్ ఫర్ లోకల్' స్ఫూర్తితో స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని సూచించారు. ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. బూత్ స్థాయి నుంచే పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రతి బూత్‌లో కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని భండారి శాంతికుమార్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను ప్రతి ఇంటికీ చేరవేయడంలో బీజేపీ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని అన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షుడు మదన్, బాబయ్య నాయుడు, మండల అధ్యక్షుడు ఉప్పరి జగదీశ్వర్, సాగర్, సతీష్, శ్రీకాంత్, బలరాం తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చికెన్ మటన్ తిని బోర్ కొట్టిందా అయితే

-తాజా మేక రక్తంతో వేపుడు చేస్తే చాలా రుచిగా ఉంటుంది..?

తెలంగాణ పత్రిక ప్రతినిధి



ఇంట్లోనే ఈజీగా మైసూరు స్టైల్ మేక రక్తపు వేపుడు..

ఆదివారం వస్తే చికెన్ బిర్యానీ, మటన్ కర్రీ వంటి వంటకాలు తిని బోర్ కొట్టిన మాంసాహార ప్రియుల కోసం మైసూరు శైలి 'మేక రక్తపు వేపుడు' (గోట్ బ్లడ్ ఫ్రై) ఒక విభిన్నమైన, అద్భుతమైన ఆప్షన్. ఎలాంటి అదనపు కృత్రిమ మసాలాల హడావిడి లేకుండా చాలా తక్కువ కారంతో, ఆరోగ్యకరమైన పద్ధతిలో ఈ సాంప్రదాయ వంటకాన్ని తయారు చేస్తారు. వేడి వేడి అన్నంలోకి పప్పు చారు లేదా రసంతో పాటు నంజుకోవడానికి ఈ సైడ్ డిష్ ఎంతో రుచిగా ఉంటుంది. సాధారణంగా వారాంతం రాగానే మాంసాహార ప్రియుల ఇళ్లలో చికెన్ బిర్యానీ, మటన్ సాంబార్ లేదా క్రిస్పీ కబాబ్ వంటి వంటకాలే ఎక్కువగా కనిపిస్తుంటాయి. అయితే ప్రతి వారం ఒకే రకమైన మాంసాహారం తిని విసిగిపోయిన వారికి మైసూరులో భోజనంతో పాటు ఆస్వాదించడానికి ఒక అద్భుతమైన సాంప్రదాయ సైడ్ డిష్ అందుబాటులో ఉంది. అదే మేక రక్తపు వేపుడు. దీనిని బ్లడ్ సలాడ్ అని కూడా పిలుస్తారు. ఇంట్లో పప్పు పులుసు లేదా ఘాటైన రసం ఉన్నప్పుడు ఈ బ్లడ్ ఫ్రైని కాంబినేషన్‌గా తింటే ఆ రుచే వేరు. ఎలాంటి భారీ మసాలాలు లేకుండా, అత్యంత సులభమైన పద్ధతిలో నోరూరించేలా ఈ వంటకాన్ని ఎలా తయారు చేసుకోవాలో ఇప్పుడు వివరంగా చూద్దాం.ఉల్లిపాయలు: 3 నుండి 4 (సన్నగా తరిగినవి)

పచ్చిమిరపకాయలు: 3 (రుచికి సరిపడా)

అల్లం-వెల్లుల్లి పేస్ట్: 1 టీస్పూన్

కరివేపాకు: కొద్దిగా

నూనె: 5 టేబుల్ స్పూన్లు

ఉప్పు: రుచికి సరిపడా

తయారీ విధానం మొదటగా మార్కెట్ నుండి తెచ్చిన తాజా మేక రక్తాన్ని , బోటిని వేర్వేరుగా పొయ్యి మీద పెట్టి నీళ్లలో బాగా ఉడికించుకోవాలి. ఇవి చక్కగా ఉడికి గట్టిపడిన తర్వాత, ఉడికించిన ఆ రక్తాన్ని ఒక కత్తి సహాయంతో చిన్న చిన్న చతురస్రాకార ముక్కలుగా కోసుకోవాలి. అదేవిధంగా ఉడికించి పెట్టుకున్న బోటిని కూడా అంతే చిన్న ముక్కలుగా కోసి పక్కన పెట్టుకోవాలిరెండవ దశలో పోపును సిద్ధం చేసుకోవాలి. ఇందుకోసం పొయ్యి మీద ఒక బాణలి పెట్టి అందులో 5 టేబుల్ స్పూన్ల నూనె వేసి వేడి చేయాలి. నూనె బాగా వేడెక్కిన తర్వాత అందులో సన్నగా తరిగి పెట్టుకున్న ఉల్లిపాయ ముక్కలను వేసి బాగా వేయించాలి. ఈ వేపుడులో ఉల్లిపాయ ముక్కలు ఎంత ఎక్కువగా వేస్తే వంటకానికి అంత అద్భుతమైన కమ్మదనం , రుచి వస్తుంది. ఉల్లిపాయలు మంచి గోధుమ రంగులోకి మారిన తర్వాత అందులో పచ్చిమిర్చి ముక్కలు, ఒక స్పూన్ అల్లం-వెల్లుల్లి పేస్ట్ , తాజా కరివేపాకు వేసి పచ్చి వాసన పోయేంత వరకు తక్కువ మంట మీద బాగా వేయించుకోవాలి. చివరి దశలో పోపు అంతా పక్కాగా సిద్ధమైన వెంటనే, మనం ముందే ముక్కలుగా కోసి పక్కన పెట్టుకున్న మేక బోటి ముక్కలను , రక్తం ముక్కలను ఆ బాణలిలో వేసి పోపు అంతా పట్టేలా మెల్లగా కలుపుకోవాలి. ఈ రెండు పదార్థాలు అప్పటికే నీళ్లలో బాగా ఉడికించినవి కాబట్టి, వీటిని నూనెలో ఎక్కువ సమయం పాటు వేయించాల్సిన అవసరం అస్సలు లేదు. చివరగా ఈ మిశ్రమానికి రుచికి సరిపడా ఉప్పును మాత్రమే జోడించి, ఒక 2 నిమిషాల పాటు తక్కువ మంట మీద తేలికగా వేయించి స్టవ్ ఆపివేయాలి. ఎలాంటి ఘాటైన మసాలాలు లేని, ఆరోగ్యకరమైన , ఎంతో రుచికరమైన మైసూరు స్టైల్ మేక రక్తపు వేపుడు ఆస్వాదించడానికి సిద్ధంగా ఉంది. ఈ ఆదివారం మీ ఇంట్లో ఎప్పుడూ చేసే చికెన్, మటన్ కూరలకు బ్రేక్ ఇచ్చి, వేడి అన్నంలోకి రసంతో పాటు ఈ విభిన్నమైన బ్లడ్ ఫ్రైని ప్రయత్నించి మీ భోజనాన్ని మరింత స్పెషల్‌గా మార్చుకోండి.

# అండర్--12 ఫ్రెండ్‌షిప్ టోర్నీలో...







-శ్రీలంకపై హైదరాబాద్ జట్టు ఘన విజయం
-సత్తా చాటిన సిద్దిపేట కుర్రాళ్లు..
-కెప్టెన్ ముత్యాల విశ్వ తేజకు అభినందనల వెల్లువ

నంగునూరు, ఆగష్టు 30(తెలంగాణ పత్రిక):

అంతర్జాతీయ స్థాయి అండర్--12 ఫ్రెండ్ షిప్ క్రికెట్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. హైదరాబాద్ వేదికగా ఏఎస్ స్పోర్ట్స్ అండ్ ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు జరిగిన ఇండియా, శ్రీలంక అండర్--12 ఫ్రెండ్‌షిప్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ జట్టు విజేతగా నిలిచి సత్తా చాటింది. ఈ టోర్నీలో హైదరాబాద్ జట్టు తరపున ఆడిన సిద్ధిపేటకు చెందిన యువ క్రికెటర్లు తమ ప్రతిభను చాటు కోవడం విశేషంగా నిలిచింది. జట్టులో దాదాపు ఎనిమిది మంది ఆటగాళ్లు సిద్ధిపేట పట్టణానికి చెందిన వారు ఉన్నారు. మిగిలిన ఆటగాళ్లు హైదరాబాద్‌కు చెందినవారు. ముఖ్యంగా సిద్ధిపేటకు చెందిన ముత్యాల విశ్వ తేజ హైదరాబాద్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి జట్టును విజయ పథంలో నడిపించడం అభినందనీయం.

**నాలుగు మ్యాచ్‌ల్లో విశ్వతేజ బ్యాటింగ్ జోరు**

టోర్నీ ఆరంభం నుంచి కెప్టెన్ ముత్యాల విశ్వ తేజ బ్యాటింగ్‌లో తన సత్తా చాటాడు. వరుసగా జరిగిన మ్యాచ్‌లలో 46, 25, 54, 25 పరుగులు సాధించి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఒత్తిడిలోనూ సమర్థవంతంగా బ్యాటింగ్ చేశాడు. జట్టుకు అవసరమైన పరుగులు సాధించి తన నాయకత్వ లక్షణాలను ప్రదర్శించాడు. విశ్వ తేజతో పాటు సిద్ధిపేటకు చెందిన ఇతర యువ ఆటగాళ్లు కూడా సమష్టిగా రాణించడంతో హైదరాబాద్ జట్టు టోర్నీలో అద్భుత ప్రదర్శన కనబరిచింది.

**ఫైనల్లో ఉత్కంఠ భరిత పోరు**

ఇండియా--శ్రీలంక అండర్--12 ఫ్రెండ్‌షిప్ టోర్నీలో మొత్తం నాలుగు జట్లు పాల్గొన్నాయి. హైదరాబాద్ జట్టు, ఎలైట్ ప్రో జట్టు, శ్రీలంక జట్టు, తెలంగాణ జట్టు పోటీలో పాల్గొన్నాయి. లీగ్ దశలో ప్రతిభ కనబరిచిన హైదరాబాద్, ఎలైట్ ప్రో జట్లు ఫైనల్‌కు చేరుకున్నాయి. ఇరవై ఓవర్ల ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఎలైట్‌ప్రో జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. హైదరాబాద్ బౌలర్ల ధాటికి నిర్ణీత 20 ఓవర్లు పూర్తికాక ముందే 16 ఓవర్లలో 87 పరుగులకు 6 వికెట్లు కోల్పోయింది. 87 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన హైదరాబాద్ జట్టు ఆత్మ విశ్వాసంతో బ్యాటింగ్ చేసింది. కేవలం 14 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 88 పరుగులు సాధించి ఘన విజయాన్ని నమోదు చేసింది. దీంతో హైదరాబాద్ జట్టు ఫైనల్‌లో విజయం సాధించి టోర్నీని సొంతం చేసుకుంది.

**విరాట్ ఆనంద్ క్రికెట్ అకాడమీకి చెందిన ఆటగాళ్ల ప్రతిభ**

హైదరాబాద్ జట్టు విజయానికి మరో ప్రత్యేకత ఉంది. జట్టు కెప్టెన్ ముత్యాల విశ్వ తేజతో పాటు పలువురు సిద్ధిపేట క్రీడాకారులు సిద్ధిపేట విరాట్ ఆనంద్ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న వారే కావడం విశేషం. చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయి ఆటగాళ్లతో పోటీ పడే అవకాశం లభించడం యువ క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. క్రమశిక్షణ, నిరంతర సాధన, కోచ్‌ల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం యువ ఆటగాళ్ల విజయానికి దోహద పడుతున్నాయని క్రీడాభిమానులు పేర్కొన్నారు.

**సిద్దిపేట క్రీడాకారులకు అభినందనలు**

అండర్--12 ఫ్రెండ్ షిప్ టోర్నీలో హైదరాబాద్ జట్టు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన సిద్దిపేట యువ క్రికెటర్లపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా కెప్టెన్ ముత్యాల విశ్వతేజ తన బ్యాటింగ్ ప్రతిభతో పాటు నాయకత్వ పటిమను ప్రదర్శించి జట్టును విజయ తీరాలకు చేర్చడంపై పలువురు అభినందనలు తెలిపారు. చిన్న వయసులోనే ఇటువంటి టోర్నీల్లో పాల్గొని ప్రతిభను నిరూపించుకోవడం భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి క్రికెట్‌కు సిద్ది పేట నుంచి మరింత మంది క్రీడాకారులు ఎదగడానికి దోహదపడుతుందని క్రీడాభిమానులు ఆశాభావం వ్యక్తం చేశారు.

**మరిన్ని విజయాలు సాధించాలి**

యువ క్రికెటర్లు ఇదే స్ఫూర్తితో మరిన్ని టోర్నమెంట్లలో పాల్గొని తమ ప్రతిభను మెరుగు పరుచుకోవాలని తల్లిదండ్రులు ఆకాంక్షించారు. క్రీడల ద్వారా పిల్లల్లో శారీరక ధారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే తత్వం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని వారు పేర్కొన్నారు. సిద్ధిపేట నుంచి అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రికెటర్లు ఎదగాలంటే చిన్ననాటి నుంచే ప్రతిభను గుర్తించి సరైన శిక్షణ, పోటీ వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందని క్రీడా వర్గాలు అభిప్రాయ పడ్డాయి. ఈ టోర్నీలో విరాట్ ఆనంద్ క్రికెట్ అకాడమీ కోచ్ ముత్యాల ఆనంద్, ఆర్గనైజర్ అంజితో పాటు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు. హైదరాబాద్ జట్టు విజయం వెనుక ఆటగాళ్ల సమష్టి కృషితో పాటు కోచ్‌లు, నిర్వాహకులు, తల్లిదండ్రుల ప్రోత్సాహం కీలకంగా నిలిచింది. సిద్ధిపేట మట్టిలో పుట్టిన ఈ చిన్నారుల క్రికెట్ ప్రతిభ భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ వేదికలపై మరింతగా మెరవాలని క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# గుడ్లగూబల గూళ్లలో సజీవ పాములు.. ప్రకృతి వింతపై శాస్త్రవేత్తల పరిశోధన.!

తెలంగాణ పత్రిక ప్రతినిధి




ప్రకృతిలో జీవుల నడుమ అనేక వింతలు, పరస్పర సహకార బంధాలు దాగి ఉన్నాయి. సాధారణంగా గుడ్లగూబలు పాములను ఆహారంగా వేటాడతాయి. కానీ, ఇటీవల వైరల్‌గా మారిన కొన్ని వార్తల్లో గుడ్లగూబలు, పాముల మధ్య ఒక విచిత్రమైన సహజీవనం వెలుగులోకి వచ్చింది. కొన్ని ప్రాంతాల్లో శాస్త్రవేత్తలు జరిపిన పరిశోధనల్లో యురేషియన్ స్కోప్స్ ఓవల్ అనే చిన్నపాటి గుడ్లగూబలు తమ గూళ్లలో సజీవంగా ఉన్న పాములను పెంచుకుంటున్నట్లు తేలిందిప్రకృతిలో అనేక వింతలు, విశేషాలు దాగి ఉన్నాయి. సాధారణంగా గుడ్లగూబలు పాములను తమ ఆహారంగా వేటాడుతుంటాయి. అయితే, టర్కీలో గుడ్లగూబలు, పాముల మధ్య ఒక విచిత్రమైన, సహకార బంధం వెలుగులోకి వచ్చింది. మధ్య టర్కీ ప్రాంతంలో శాస్త్రవేత్తలు జరిపిన పరిశోధనల్లో యురేషియన్ స్కోప్స్ ఓవల్ అనే చిన్నపాటి గుడ్లగూబలు తమ గూళ్లలో సజీవంగా ఉన్న పాములను ఉంచుకుంటున్నట్లు తేలిందిపరిశోధకులు దాదాపు ఆరు సంతానోత్పత్తి కాలాల పాటు 109 గుడ్లగూబ గూళ్లను నిశితంగా పరిశీలించారు. ఈ క్రమంలో దాదాపు 44శాతం గూళ్లలో క్సెరోటైఫ్లాప్స్ వెర్మికులరిస్ రకానికి చెందిన చిన్న గుడ్డి పాములు సజీవంగా కదులుతూ కనిపించాయి. గుడ్లగూబలు వేటాడిన ఇతర జీవులను చంపి తింటాయి. కానీ, ఈ చిన్న పాములను మాత్రం చంపకుండా ప్రాణాలతోనే తమ గూటికి మోసుకొస్తున్నాయని శాస్త్రవేత్తలు గమనించారు. ఈ ప్రక్రియ వెనుక ఒక ముఖ్యమైన కారణం ఉందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. గుడ్లగూబ గూళ్లలో మిగిలిపోయిన ఆహార వ్యర్థాలు, రెట్టల వల్ల చీమలు, హానికరమైన ఈగల లార్వాలు, ఇతర పరాన్న జీవులు చేరతాయి. ఇవి చిన్న పిల్ల గుడ్లగూబల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. గూటిలోకి తెచ్చిన ఈ గుడ్డి పాములు గూటిలోని వ్యర్థాల్లో ఉండే లార్వాలను, పురుగులను ఆహారంగా తింటాయి. దీనివల్ల గూడు శుభ్రపడటమే కాకుండా, పరాన్నజీవుల బారి నుండి పిల్ల గుడ్లగూబలు రక్షణ పొందుతాయి. ఈ విచిత్ర కలయిక వల్ల గుడ్లగూబల పిల్లలకు ఎంతో మేలు జరుగుతన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. పాములు ఉన్న గూళ్లలో గుడ్ల నుండి బయటకు వచ్చిన పిల్లలలో దాదాపు 61శాతం పిల్లలు ఆరోగ్యంగా పెరిగి ఎగిరిపోగలిగాయి. పాములు లేని గూళ్లలో పిల్లల మనుగడ రేటు కేవలం 29శాతం మాత్రమే నమోదు కావడం గమనార్హం. ఈ పాములు గుడ్లగూబల పిల్లలకు ఎలాంటి హాని చేయవు. అలాగే, గూటిలో దొరికే పురుగులు పాములకు ఆహారంగా ఉపయోగపడతాయి. గతంలో ఉత్తర అమెరికాలోని స్క్రీచ్ ఓవల్స్ లో మాత్రమే కనిపించిన ఈ విచిత్ర ప్రవర్తన, ఇప్పుడు టర్కీలోని యురేషియన్ స్కోప్స్ గుడ్లగూబలలో కూడా నిరూపితమైంది. ఇది కేవలం అనుకోకుండా జరుగుతున్న సంఘటన కాదని, గుడ్లగూబలు తమ పిల్లల రక్షణ కోసం పరిణామ క్రమంలో నేర్చుకున్న ఒక ప్రత్యేకమైన తంత్రమని పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. ప్రకృతిలో జీవుల మధ్య ఉండే ఈ పరస్పర సహకారం శాస్త్ర రంగాన్ని సైతం అబ్బురపరుస్తోంది

## మాలు నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 30:(తెలంగాణ పత్రిక):-

దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామ శ్రీ బంగారు మైసమ్మ తల్లి ఆలయ పెద్ద పూజారి ధీరావత్ మాలు నాయక్ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఈరోజు వారి స్వగృహానికి వెళ్లి మాలు నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మాలు నాయక్ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి తన సానుభూతిని తెలిపారు. వారి వెంట ఎండి యూసుఫ్, ఆంగోతు హాతిరాం నాయక్, కుందూరు వీర కోటిరెడ్డి, సోము సైదిరెడ్డి, ధీరావత్ పాచు నాయక్ ,భాషా నాయక్ ,గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాలునాయక్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా రమేశ్‌కుమార్ బాధ్యతల స్వీకరణ



తాండూరు (తెలంగాణ పత్రిక):

వికారాబాద్ జిల్లా బీజేపీ నూతన అధ్యక్షుడిగా యు. రమేశ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. తాండూరులో ఆదివారం నిర్వహించిన బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రమేశ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. చేవెళ్ల లోక్‌సభ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు నూతన అధ్యక్షుడు నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ నాయకులు నిరంతరం కృషి చేయాలని అన్నారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రమేశ్‌కుమార్ నాయకత్వంలో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం రమేశ్‌కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు, నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ ఆధ్వర్యంలో లింగంపల్లి చిరంజీవికి ఘన సన్మానంలి



మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 30:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డకు చెందిన లింగంపల్లి చిరంజీవి మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మిర్యాలగూడ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ భవన్ లో శాలువాలు, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, కో-కన్వీనర్ దాసరాజు జయరాజు, మురళి యాదవ్ మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి పాటుపడుతూ, బీసీల హక్కుల సాధనకై అహర్నిశలు శ్రమిస్తూ అంచెలంచెలుగా ఎదుగుతున్న బీసీ బిడ్డ లింగంపల్లి చిరంజీవికి మరెన్నో ఉన్నత పదవులు రావాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ పార్టీ 48వ వార్డు ఇంచార్జ్, బీఆర్ఎస్ నాయకులు బంటు దుర్గయ్య మాట్లాడుతూ.. బీసీలంతా సమైక్యంగా ఏకమై ఎక్కడ అన్యాయం జరిగినా పోరాడాలని, మా జనాభా ఎంతో మాకు అంత వాటా’ అనే నినాదంతో రాజకీయంగా బీసీలు ఎదగాలని, ప్రతి ఒక్కరూ బీసీల ఐక్యతకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కుల సంఘాల నాయకులు బీఆర్ఎస్ నాయకులు బంటు దుర్గయ్య, నక్క వెంకన్న, బంటు శ్రీనివాస్, సుధాకర్, మహేందర్ , పున్న రాములు రాజ్ కుమార్ ఎంవీఆర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ బీ ఎల్ ఏ ల ఆత్మీయ సమావేశం



మంథని, ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక): ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం బోనకల్ మండల కేంద్రం జానకీపురం గ్రామంలో నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల (బీ ఎల్ ఏ )ల ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో కలిసి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొన్నారు.

## పేదల కోసం కేంద్రం సూపర్ స్కీమ్.. అత్యంత చవక ధరకే మెడిసిన్స్.. ఎక్కడైనా తీసుకోవచ్చు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం జన ఔషది కేంద్రాలను అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ కేంద్రాల్లో తక్కువ ఖర్చుతో మెడిసన్స్ కొనుగోలు చేయవచ్చు. జనరిక్ మందులను ఇక్కడ కొనవచ్చు. పేదలకు తక్కువ ధరలకు మెడిసిన్స్ అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో కేంద్రం ఇవి తీసుకొచ్చింది ప్రధానమంత్రి భారతీయ జనౌషధి కేంద్ర యోజన (పీఎంబీజేపీ) కింద దేశవ్యాప్తంగా జనౌషధి కేంద్రాలను కేంద్ర ప్రభుత్వం ప్రారంభిస్తోంది. దేశంలోని 784 జిల్లాలకు గాను 776 జిల్లాల్లో ఈ పథకం అమల్లో ఉంది. దాదాపు అన్ని జెనరిక్ మందులు ఈ కేంద్రాల్లో తక్కువ ధరకే ప్రజలకు అందిస్తున్నారు. బ్రాండెడ్ మందులతో పోలిస్తే జన ఔషధి కేంద్రాల్లో అతి తక్కువ ధరకు మెడిసిన్స్ లభిస్తాయి. 2,110 రకాల మందులతో పాటు 315 రకాల సర్జికల్ వస్తువులు, వైద్య వినియోగ వస్తువులు,పరికరాలు అందుబాటులో ఉన్నాయి. అయితే మీరు ఈ కేంద్రాన్ని తెరవడం ద్వారా ఆదాయం పొందవచ్చు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పిస్తోందిఒకేసారి రూ.2 లక్షల ప్రోత్సాహం ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి కేంద్రం ప్రారంభించేందుకు ఒకేసారి రూ.2 లక్షల ప్రోత్సాహం కేంద్ర అందిస్తోంది. అలాగే కేంద్రం తక్కువ ధరలకే మందులను కూడా అందిస్తుంది. ఈ కేంద్రం ఏర్పాటు చేసుకుంటే మందుల అమ్మకాలపై 20 శాతం కమీషన్, ఎక్కువ విక్రయిస్తే ప్రోత్సాహకాలను కూడా అందిస్తుంది. ఏ వ్యక్తి అయినా, ఆసుపత్రి అయినా, స్వచ్ఛంద సంస్థ అయినా, లేదా ఫార్మసిస్ట్ అయినా జన ఔషధి కేంద్రాన్ని తెరవవచ్చు. ఫర్నిచర్, కంప్యూటర్లు, రిఫ్రిజిరేటర్లు మొదలైన వాటి కొనుగోలు కోసం ప్రభుత్వం రూ.2 లక్షలు అందిస్తోంది. ఈ కేంద్రాన్ని తెరవడానికి మీకు కనీసం 120 చదరపు అడుగుల స్థలం ఉండాలి. మీరు స్థలాన్ని అద్దెకు కూడా తీసుకోవచ్చు. అదనంగా మీకు తప్పనిసరిగా ఒక రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ ఉండాలి. జన ఔషధి కేంద్రం ఆమోదం పొందిన తర్వాత ఫార్మసిస్ట్ పేరు, రిజిస్ట్రేషన్ వివరాలను అందించాలి

**దరఖాస్తు ఫీజు ఎంతంటే..?**

మహిళా పారిశ్రామికవేత్త, మాజీ సైనికుడు, దివ్యాంగులు, ఎస్సీ/ఎస్టీ వర్గానికి చెందినవారు ఆకాంక్షిత జిల్లాలు, హిమాలయ ప్రాంతాలు, ద్వీప ప్రాంతాలు, లేదా ఈశాన్య రాష్ట్రాలకు చెందినవారైతే ఒక సర్టిఫికేట్, అండర్‌టేకింగ్ సమర్పించాలి. దరఖాస్తు ఫీజు రూ.5 వేలు ఉంటుంది. మహిళా పారిశ్రామికవేత్తలు, దివ్యాంగులు, ఎస్సీ/ఎస్టీ వ్యక్తులు, మాజీ సైనికులు, మరియు నీతి ఆయోగ్ గుర్తించిన ఆకాంక్షిత జిల్లాలు, హిమాలయ ప్రాంతాలు, ద్వీప ప్రాంతాలు, మరియు ఈశాన్య రాష్ట్రాలకు చెందిన పారిశ్రామికవేత్తలకు ఈ రుసుము చెల్లించకుండానే ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏదైనా వ్యాపారం స్టార్ట్ చేయాలని లేదా మెడికల్ షాప్ పెట్టాలని చాలామంది అనుకుంటూ ఉంటారు. వారికి ఇది మంచి ఎంపికగా చెప్పవచ్చు. మీ వ్యాపారాన్ని కావాల్సిన సాయం కేంద్ర ప్రభుత్వం నుంచి పొందవచ్చు.

# రైతన్నా.. క్యాప్సికమ్ సాగుతో ఖతర్నాక్ ఆదాయం.. ఈ టిప్స్ పాటిస్తే ఏడాది పొడవున లక్షల్లో లాభాలు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి

సాంప్రదాయ పంటలు వేసి నష్టపోవడం కంటే.. ఆధునిక పద్ధతుల్లో వాణిజ్య పంటలు సాగు చేస్తే కళ్లు చెదిరే లాభాలు ఆర్జించవచ్చని నిరూపిస్తున్నారు కొంతమంది రైతులు. ముఖ్యంగా గ్రీన్‌హౌస్‌లో క్యాప్సికమ్ సాగు చేస్తూ ఏడాది పొడవునా లక్షల్లో ఆదాయం పొందుతున్నారు. మార్కెట్‌లో పచ్చి, ఎరుపు, పసుపు రంగుల క్యాప్సికమ్‌కు ఉన్న విపరీతమైన డిమాండ్‌ను సొమ్ము చేసుకుంటూ అధిక దిగుబడి సాధించే పక్కా సాగు మెళకువలు తెలుసుకుందాం సాంప్రదాయ వ్యవసాయానికి భిన్నంగా వాణిజ్య పంటల వైపు అడుగులు వేస్తున్న రైతులకు క్యాప్సికమ్ సాగు ఒక అద్భుతమైన ఆదాయ వనరుగా మారుతుంది. సరైన ప్రణాళిక, ఆధునిక పద్ధతులు పాటిస్తే గ్రీన్‌హౌస్ లేదా పాలీహౌస్ విధానంలో క్యాప్సికమ్ సాగు చేస్తూ ఏడాది పొడవునా స్థిరమైన రాబడిని పొందవచ్చు. మార్కెట్‌లో సాధారణ పచ్చి క్యాప్సికమ్‌తో పాటు ఎరుపు, పసుపు రంగుల రకాలకు విపరీతమైన డిమాండ్ ఉండటంతో రైతులకు ఇది లాభదాయకమైన వ్యాపారంగా మారింది.న్‌హౌస్ విధానంలో పంటకు కావాల్సిన ఉష్ణోగ్రత, తేమను



నియంత్రించే అవకాశం ఉండటంతో అన్ని కాలాల్లోనూ నాణ్యమైన దిగుబడి సాధించవచ్చు. అధిక దిగుబడినిచ్చే హైబ్రిడ్ నారు మొక్కలను ఎంచుకోవాలి. మొక్కల మధ్య తగినంత దూరం ఉండేలా నాటడం ముఖ్యం. క్యాప్సికమ్ మొక్కలు ఏపుగా పెరిగి కాయల బరువుకు వంగిపోకుండా తీగలు, తాళ్ల సాయంతో సరైన ఆధారాన్ని కల్పించాలి. డ్రిప్ విధానం ద్వారా మొక్కల వేర్లకు నేరుగా సమపాళ్లలో నీరు అందుతుంది. దీనివల్ల నీటి వృథా తగ్గడమే కాకుండా కలుపు సమస్య అదుపులో ఉంటుంది. సమగ్ర ఎరువులు, చీడపీడల యాజమాన్యం క్యాప్సికమ్ పంటలో అధిక దిగుబడి సాధించడానికి పోషక యాజమాన్యం ఎంతో ముఖ్యం. నేల స్వభావం, పంట ఎదుగుదల దశలను బట్టి సిఫార్సు చేసిన ఎరువులను ఫెర్టిగేషన్ పద్ధతిలో అందించాలి. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, పశువుల ఎరువు, వర్మీ కంపోస్ట్ వంటి సేంద్రియ ఎరువులకు ప్రాధాన్యత ఇవ్వాలి. కీటకాలు, శిలీంధ్ర వ్యాధుల దాడిని ప్రారంభ దశలోనే గుర్తించి జీవ నియంత్రణ పద్ధతులు లేదా సరైన సస్యరక్షణ మందులను వినియోగించి పంట నష్టాన్ని నివారించాలిమార్కెటింగ్ వ్యూహంతోనే గరిష్ట లాభాలు రక్షిత వాతావరణంలో సాగు చేయడం వల్ల ఒకే పంట నుంచి దీర్ఘకాలం పాటు నిరంతరంగా కోతలు చేపట్టవచ్చు. అయితే దిగుబడితో పాటు మార్కెటింగ్ పైనే రైతుల లాభాలు ఆధారపడి ఉంటాయి. మార్కెట్‌లో క్యాప్సికమ్‌కు ధరలు ఎక్కువగా ఉండే సమయాలను అంచనా వేసి నాట్లు, కోతలను ప్లాన్ చేసుకోవాలి. స్థానిక హోల్‌సేల్ మార్కెట్లతో పాటు పెద్ద పెద్ద రెస్టారెంట్లు, హోటళ్లు, సూపర్ మార్కెట్లతో నేరుగా ఒప్పందాలు కుదుర్చుకుంటే మధ్యవర్తుల బెడద లేకుండా అధిక నికర లాభాలను ఆర్జించవచ్చు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పక్కా మార్కెట్ అంచనాలతో ముందుకెళ్తే గ్రీన్‌హౌస్ క్యాప్సికమ్ సాగు అన్నదాతలకు ఏడాది పొడవునా లాభాల పంట పండిస్తుందనడంలో సందేహం లేదు.

# నెలకు రూ.1200తో రూ.6 లక్షలు మీ సొంతం.. కేంద్రం అద్భుత పథకం..

తెలంగాణ పత్రిక ప్రతినిధి

సుకన్య సమృద్ధి యోజన పథకంలో నెలకు రూ.1200 పెట్టుబడి పెడితే చాలు.. దీర్ఘకాలంలో మీ కుమార్తె భవిష్యత్తుకు సిర్ధమైన ఆర్థిక నిధిని సృష్టించుకోవచ్చు. ప్రస్తుతం దీని వడ్డీ రేటు 8.2 శాతంగా ఉంది. రాబోయే రోజుల్లో పెంచితే ఆదాయం మరింత పెరుగుతుంది. తమ కుమార్తెల భవిష్యత్ కోసం డబ్బులు పొదుపు చేయాలనుకునే తల్లిదండ్రుల కోసం అద్భుతమైన పథకం ఏదైనా ఉందంటే.. అది సుకన్య సమృద్ధి యోజనగా చెప్పవచ్చు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఈ పథకంలో మీ పెట్టుబడి సురక్షితంగా ఉంటుంది. అంతేకాకుండా స్టాక్ మార్కెట్ల ఒడిదొడుకులకు ప్రభావితం అవ్వదు. దీంతో పాటు కేంద్ర ప్రభుత్వం అత్యధిక వడ్డీ రేటును కూడా అందిస్తోంది. ప్రస్తుతం వార్షిక వడ్డీ రేటు 8.2 శాతంగా ఉంది. తమ కుమార్తెల కోసం స్థిరమైన ఆదాయం పొగుచేసుకోవాలనుకునేవారికి ఇది మంచి పథకంగా చెప్పవచ్చు. అయితే ప్రభుత్వం వడ్డీ రేట్లను



ఎప్పటికప్పుడు మారుస్తూ ఉంటుంది. దీంతో భవిష్యత్తులో పెరిగే అవకాశం కూడా ఉంటుందని చెప్పవచ్చు. ఇదే జరిగితే మీ పెట్టుబడి ద్వారా వచ్చే ఆదాయం మరింత పెరుగుతుంది21 ఏళ్ల పాటు కొనసాగిస్తే ఎంత వస్తుందంటే..? సుకన్య సమృద్ధి యోజన పథకంలో ప్రతీ నెలా రూ.1200 పెట్టుబడి పెడితే ఏడాదికి రూ.14,400 అవుతుంది. 15 ఏళ్ల పాటు పెడితే మొత్తం రూ.216000 అవుతాయి. ప్రస్తుత వార్షిక వడ్డీ రేటు 8.20 శాతం ప్రకారం లెక్కిస్తే వడ్డీ రూపంలో రూ.4.74 లక్షలు అందుతాయి. అయితే 15 ఏళ్లకు మెచ్యూర్ అయినా 21 సంవత్సరాల వరకు మీరు ఖాతా కొనసాగించవచ్చు. అప్పటివరకు మీ ఖాతాలో వడ్డీ జమ అవుతూ ఉంటుంది. అప్పటికీ మీ మొత్తం నిధి రూ.6.90 లక్షలకు చేరుకుంటుంది. 15 ఏళ్ల పాటు మీరు నెలవారీ డిపాజిట్ చేస్తే సరిపోతుంది. ఆ తర్వాత 21 సంవత్సరాలు వచ్చే వరకు ఎలాంటి డిపాజిట్ చేయకపోయినా వడ్డీ అనేది కొనసాగుతూ ఉంటుంది. వడ్డీపై వడ్డీ జమ కావడం వల్ల మీ నిధి దీర్ఘకాలంలో భారీగా పెరుగుతుంది. ఈ ఖాతా ఎప్పుడు తెరవాలి..? 10 సంవత్సరాల్లోపు వయస్సు ఉన్న పిల్లల పేరుపై మాత్రమే ఈ ఖాతా తెరవొచ్చు. పిల్లల పేర్లపై తల్లిదండ్రులు సంరక్షకులుగా ఉండి ఓపెన్ చేయాల్సి ఉంటుంది. కుమార్తెకు 10 ఏళ్లు దాటితే సుకన్య సమృద్ధి యోజన ఖాతా తెరవడానికి నిబంధనలు అనుమతించవు. ఈ అకౌంట్‌లో కనీస వార్షిక డిపాజిట్ రూ.250, గరిష్టంగా రూ.1.50 లక్షలు జమ చేయవచ్చు. కుమార్తెకు 18 ఏళ్లు నిండిన తర్వాత ఉన్న విద్య కోసం పాక్షికంగా కొంత మొత్తం విత్ డ్రా చేసుకోవచ్చు. అయితే గడువు ముగిసిన తర్వాత మొత్తం ఒకేసారి తీసుకోవచ్చు

# ఇన్నాళ్లు ఎలా మిస్సయ్యాం.. కొత్తిమీర వీరికి విషంతో సమానం.. తింటే ఆ సమస్యలు కొని తెచ్చుకున్నట్లే..

తెలంగాణ పత్రిక ప్రతినిధి

వంటింట్లో గుబాళించే కొత్తిమీర అంటే అందరికీ ఇష్టమే. వంటకాల రుచిని పెంచే ఈ పచ్చటి ఆకుల్లో ఎన్నో ఔషధ గుణాలున్న మాట వాస్తవమే అయినా.. కొందరికి మాత్రం ఇది విషంతో సమానమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మంచిదని అతిగా వాడితే ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందంటున్నారు ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ కె.ఎస్. సోమశేఖర్ రావు. ఇంతకీ కొత్తిమీర ఎవరికి హానికరం? దీని వల్ల పొంచి ఉన్న అసలు ముప్పేంటి? అనే వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం కొత్తిమీరలో పొటాషియం పరిమాణం చాలా ఎక్కువగా ఉంటుంది. సాధారణ వ్యక్తులకు ఇది మేలు చేసినప్పటికీ, కిడ్నీ సమస్యలతో బాధపడేవారి శరీరం అదనపు పొటాషియాన్ని బయటకు పంపించలేదు. దీనివల్ల రక్తంలో పొటాషియం స్థాయిలు అకస్మాత్తుగా పెరిగిపోయి గుండె స్పందన రేటులో తీవ్ర హెచ్చుతగ్గులు ఏర్పడతాయి. ఇది తీవ్రమైన గుండెపోటు ప్రమాదానికి దారితీయవచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి బలహీనమైన మూత్రపిండాల పనితీరు ఉన్నవారు కొత్తిమీర విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలి.కొత్తిమీరకు సహజంగానే రక్తపోటును తగ్గించే గుణం ఉంది. ఇది అధిక రక్తపోటు ఉన్నవారికి మంచిదే అయినప్పటికీ, ఇప్పటికే లో బీపీ సమస్యతో బాధపడేవారు కొత్తిమీరను జ్యూస్ రూపంలో లేదా ఆహారంలో అధికంగా తీసుకుంటే ప్రమాదం పెరుగుతుంది. దీనివల్ల వారి రక్తపోటు మరింత పడిపోయి తల తిరగడం, అకస్మాత్తుగా స్పృహ కోల్పోవడం వంటి తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయి. అందువల్ల తక్కువ రక్తపోటు బాధితులు దీనిని పరిమితంగా మాత్రమే



తీసుకోవాలని డాక్టర్ సోమశేఖర్ రావు వివరిస్తున్నారుమధుమేహ రోగులు షుగర్ నియంత్రణ కోసం మందులు లేదా ఇన్సులిన్ తీసుకుంటూ అధిక మొత్తంలో కొత్తిమీరను వాడితే, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అకస్మాత్తుగా ప్రమాదకర స్థాయికి పడిపోయే హైపోగ్లైసీమియా ముప్పు పొంచి ఉంది. పరిస్థితి విషమిస్తే రోగులు కోమాలోకి వెళ్లే ప్రమాదం కూడా ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అదేవిధంగా తీవ్రమైన కాలేయ ఇన్ఫెక్షన్లు, సిర్రోసిస్ వంటి కాలేయ సమస్యలతో బాధపడేవారు దీనిని ఎక్కువగా తీసుకుంటే కాలేయంపై అదనపు భారం పడి, దాని పనితీరు మరింత దెబ్బతినే అవకాశం ఉందికొంతమందికి కొత్తిమీర వాడకం వల్ల చర్మంపై ఎర్రటి దద్దుర్లు, దురద వంటి అలర్జీలు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆస్తమా లేదా ఇతర శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు పచ్చి కొత్తిమీరను పీల్చినా లేదా నేరుగా తిన్నా తీవ్రమైన శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. అటువంటి వారు పచ్చి ఆకులను వాడకపోవడమే మంచిదిఏదైనా శస్త్రచికిత్స చేయించుకోవాల్సి ఉన్న రోగులు ఆ ప్రక్రియకు కనీసం రెండు వారాల ముందు నుంచే అధిక మోతాదులో కొత్తిమీర తీసుకోవడం నిలిపివేయాలని డాక్టర్ సోమశేఖర్ రావు సూచిస్తున్నారు. లేదంటే ఇది ఆపరేషన్ సమయంలో బీపీ, షుగర్ స్థాయిలను ప్రభావితం చేసి తీవ్ర సమస్యలకు దారితీస్తుంది. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు పచ్చి కొత్తిమీర చట్నీలు, జ్యూస్‌లకు పూర్తిగా దూరంగా ఉంటూ, కేవలం వంటలలో తేలికగా ఉడికించి మితంగా తీసుకోవడం మాత్రమే పూర్తిగా సురక్షితం

# ఉదయాన్నే టీ, కాఫీలు మానేసి ఇది ఒక్క గ్లాస్ తాగితే మీ చిట్టి గుండె పదిలంగా ఉండడం పక్కా..

తెలంగాణ పత్రిక ప్రతినిధి

నేటి ఉరుకుల పరుగుల జీవనశైలిలో అసిడిటీ, గ్యాస్, మలబద్ధకం, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సమస్యలు కామన్‌గా మారింది. చాలా మంది తమ రోజును టీ లేదా కాఫీతో ప్రారంభిస్తుంటారు. ఇది ఖాళీ కడుపుతో ఉన్న పేగుల పొరను దెబ్బతీసి అసిడిటీని మరింత ఎక్కువ చేస్తుంది. వీటికి బదులుగా ఉదయాన్నే ఒక సహజ పానీయంతో రోజును ప్రారంభించాలనుకుంటే మెంతి నీరు అద్భుత పరిష్కారంగా నిలుస్తుంది. ఆయుర్వేదంలో వాత, కఫ దోషాలను సమతుల్యం చేయడానికి మెంతులను శతాబ్దాలుగా ఔషధంగా ఉపయోగిస్తున్నారు.ఆధునిక పోషకాహార శాస్త్ర పరిశోధనల ప్రకారం.. మెంతులలో పుష్కలంగా ఉండే ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, జిగురు పదార్థం జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. జర్నల్ ఆఫ్ ఫుడ్ బయోకెమిస్ట్రీ అధ్యయనం ప్రకారం.. మెంతుల జిగురు జీర్ణాశయం, ప్రేగుల గోడలపై ఒక రక్షక పొరను ఏర్పరుస్తుంది. ఇది శరీరంలో హైడ్రోక్లోరిక్ ఆమ్లం వల్ల కలిగే మంట, ఎసిడిటీ నుండి తక్షణ ఉపశమనాన్ని అందించి, ప్రేగుల ఆరోగ్యాన్ని సంరక్షిస్తుందిబరువును నియంత్రించడంలో, కొవ్వును కరిగించడంలో కూడా మెంతి నీరు కీలక పాత్ర



పోషిస్తుంది. మెంతులలో ఉండే గెలాక్టోమన్నన్ అనే కరిగే పీచు పదార్థం పేగుల్లో జెల్ లాగా మారి, ఆహారం జీర్ణమయ్యే ప్రక్రియను స్లోగా చేస్తుంది. క్లినికల్ న్యూట్రిషన్ రీసెర్చ్ ప్రకారం.. ఇది ఎక్కువ సేపు ఆకలి వేయకుండా చూసి అనవసర ఆహార కోరికలను కట్టడి చేస్తుంది. ఫలితంగా కొవ్వు జీవక్రియ వేగవంతమై, సహజంగా బరువు తగ్గడానికి దోహదపడుతుంది. గుండె ఆరోగ్యం, కొలెస్ట్రాల్ నియంత్రణలో మెంతి గింజల్లోని స్టెరాయిడల్ సాపోనిన్లు విశేషంగా సహాయపడతాయి. ఈ సహజ సమ్మేళనాలు కాలేయంలో కొలెస్ట్రాల్ శోషణను అడ్డుకుంటాయి. రోజూ క్రమం తప్పకుండా మెంతి నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో హానికరమైన చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ల స్థాయిలు తగ్గి, రక్తనాళాల్లో పూడికలు ఏర్పడే ప్రమాదం తప్పుతుంది. తద్వారా గుండె పనితీరు మెరుగ్గా ఉంటుందిమధుమేహ రోగులలో రక్తంలో చక్కెర స్థాయిలను అదుపు చేయడానికి మెంతులు బాగా ఉపయోగపడతాయి. ఇండియన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ బయోకెమిస్ట్రీ పరిశోధనల ప్రకారం.. మెంతులలో ఉండే 4 హైడ్రాక్సీఐసోలూసిన్ అనే అరుదైన అమైనో ఆమ్లం క్లోమం నుండి ఇన్సులిన్ విడుదలను ప్రోత్సహిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగడం వల్ల ఆహారం తిన్న తర్వాత రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా నియంత్రణలో ఉంటాయి. అంతేకాకుండా ఇందులోని యాంటీఆక్సిడెంట్లు శరీరం నుండి టాక్సిన్లను బయటకు పంపి చర్మాన్ని కాంతివంతం చేస్తాయి.ఈ సంజీవనిని తయారు చేసుకోవడానికి ఒక టీస్పూన్ మెంతులను ఒక గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టి, ఉదయాన్నే పరగడుపున ఆ నీటిని వడకట్టి తాగాలి. నానబెట్టిన గింజలను నమిలి తినడం వల్ల అదనపు పీచు అందుతుంది. అయితే మెంతులకు శరీరాన్ని వేడి చేసే స్వభావం ఉన్నందున వీటిని మితంగానే తీసుకోవాలి. తక్కువ రక్త చక్కెర సమస్య ఉన్నవారు లేదా ఇతర దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు వైద్యుల సలహా మేరకు దీనిని అలవాటు చేసుకోవడం మంచిది

# ఊర్లో ఇంటిపక్కనే ఉండే మొనగాడు సంజీవని.. కొవ్వును ఇట్టే కోసిపడేస్తది...

తెలంగాణ పత్రిక ప్రతినిధి

కేలరీలకు కేలరీలు కరిగిపోవాల్సిందే..

బూడిద గుమ్మడికాయ తక్కువ కేలరీలు, అధిక నీటి శాతం కలిగిన పోషక విలువలున్న కూరగాయ. ఇందులోని పోషకాలు, ఫైబర్ కారణంగా బరువు నియంత్రణకు, సమతుల్య ఆహారంలో భాగంగా రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించుకోవడానికి తోడ్పడవచ్చు. బూడిద గుమ్మడిని కూరగా, సూప్‌గా లేదా ఇతర కూరగాయలతో కలిపి తీసుకోవచ్చు. అయితే మధుమేహం వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఆహారంలో మార్పులు చేసుకునే ముందు వైద్య నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.ప్రకృతి మనకు ఎన్నో రకాల పోషకపదార్థాలను, సహజ సిద్ధమైన ఔషధాలను అందజేసింది.. అలాంటి వాటిలో బూడిద గుమ్మడికాయ ఒకటి.. దీనిలో ఎన్నో రకాల పోషకాలు, ఖనిజాలు దాగున్నాయి.. అన్ని కాయలతో పోలిస్తే.. బూడిద గుమ్మడి మన ఆరోగ్యంపై ఎంతో సానుకూల ప్రభావం చూపుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా పల్లెటూళ్ళలో సులభంగా లభించే ఈ కూరగాయ, కొత్త ఇంట్లో దిష్టి నివారణ కోసం వాడడం సర్వసాధారణం. అయితే, దీనిలో దాగి ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు అనేకం. ఇది బరువు తగ్గడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి కీలక పాత్ర పోషిస్తుంది.పోషక విలువలు -- కేలరీలు: బూడిద గుమ్మడిలో కేలరీల శాతం అత్యంత తక్కువ. 100 గ్రాముల బూడిద గుమ్మడిలో కేవలం సుమారు 10 కేలరీలు మాత్రమే ఉంటాయి. దీనిలో 95-96% నీరే ఉంటుంది. అందువల్ల, దీనిని "జీరో కేలరీ" ఆహారంగా పరిగణించవచ్చు.. ఉదాహరణకు, 300 ఎఁత్రీ బూడిద గుమ్మడి జ్యూస్ తాగినప్పటికీ, 30 కేలరీలు కూడా లభించవు. ఇది కూరగాయలలోనే అత్యంత తక్కువ కేలరీలు కలిగినదిగా నిలుస్తుంది. కేలరీలు తక్కువగా ఉన్నప్పటికీ, ఇది విటమిన్లు, మినరల్స్‌ను సమృద్ధిగా అందిస్తుంది. ఈ పోషకాలు శరీరానికి అవసరమైన లవణాలను అందించి, ఆరోగ్యంగా ఉంచుతాయని.. నిపుణులు చెబుతున్నారు.

**బరువు తగ్గడంలో సహాయం:**




బూడిద గుమ్మడిలో కేలరీలు తక్కువగా ఉండటం.. నీటి శాతం ఎక్కువగా ఉండటం, ఫైబర్ అధికంగా ఉండటం వలన బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక ఆదర్శవంతమైన ఆహారం. దీనిని తీసుకోవడం వలన కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది.. తద్వారా అనవసరమైన ఆహారపు కోరికలు తగ్గి, ఎక్కువ కేలరీలు తీసుకోకుండా నివారిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థను కూడా శుభ్రపరుస్తుంది. దీంతోపాటు.. కొలెస్ట్రాల్ ను కూడా తగ్గించేలా చేస్తుందిరక్తంలో చక్కెర నియంత్రణ:

మధుమేహ వ్యాధిగ్రస్తులకు బూడిద గుమ్మడి ఒక వరం. దీని తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్, అధిక ఫైబర్ కంటెంట్ కారణంగా, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడంలో సహాయపడుతుంది. క్రమం తప్పకుండా బూడిద గుమ్మడిని ఆహారంలో భాగం చేసుకోవడం వలన చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి.

**బూడిద గుమ్మడిని తీసుకునే పద్ధతులు:**

బూడిద గుమ్మడిని అనేక విధాలుగా ఆహారంలో చేర్చుకోవచ్చు. కూరలు: లేత బూడిద గుమ్మడికాయలతో కూరలు వండుకోవచ్చు. కొబ్బరి పాలు, టమాటా పేస్ట్ కలిపి తయారుచేసే "బూడిద గుమ్మడికాయ కూటు" చాలా రుచిగా ఉంటుంది. ఇది పుల్కా వంటి వాటితో తినడానికి చాలా బాగుంటుంది. వడియాలు పట్టుకుని, వాటిని వేపుకుని తినడం కూడా ఒక పద్ధతి. అయితే, ఎక్కువ వేగకుండా చూసుకోవాలి, లేకపోతే పోషక విలువలు దెబ్బతింటాయి. జ్యూస్: బూడిద గుమ్మడి జ్యూస్ కూడా ఒక అద్భుతమైన ఆరోగ్య పానీయం. జ్యూస్ తయారుచేయడానికి, తొక్క తీసి, గింజలు తొలగించి, కండను మిక్సీలో వేసి గ్రైండ్ చేయాలి. వడకట్టి, తేనె, నిమ్మరసం కలుపుకుని తాగవచ్చు. అచ్చంగా బూడిద గుమ్మడి జ్యూస్ తాగలేకపోతే, టమాటా కలిపి తాగవచ్చు. టమాటా కలిపితే జ్యూస్‌కి రంగు, రుచి వస్తాయివెజిటబుల్ జ్యూస్‌లో భాగం: క్యారెట్, బీట్‌రూట్, టమాటా, కీరదోసకాయ వంటి ఇతర కూరగాయలతో కలిపి జ్యూస్ చేసేటప్పుడు, కీరదోసకాయకు బదులుగా బూడిద గుమ్మడిని ఉపయోగించవచ్చు. ముందుగా బూడిద గుమ్మడి ముక్కలు, టమాటాలు గ్రైండ్ చేసి, తరువాత క్యారెట్, బీట్‌రూట్ వంటివి వేసి నీళ్లు కలపకుండా జ్యూస్ చేసుకోవచ్చు.

పల్లెటూళ్ళలో బూడిద గుమ్మడి ఉచితంగా లభిస్తుంది.. కాబట్టి, వారు తరచుగా దీనిని ఉపయోగించుకోవచ్చు. పట్టణాలలో ఖరీదు ఎక్కువ కాబట్టి, లభించినప్పుడు, అందుబాటులో ఉన్నప్పుడు దీని జ్యూస్‌ను సేవించడం మంచిది. ఉదయం బూడిద గుమ్మడి జ్యూస్, సాయంత్రం వెజిటబుల్ జ్యూస్ తాగడం వల్ల పండ్ల రసాలు తాగకపోయినా శరీరానికి ఎటువంటి ఇబ్బందులు ఉండవు. ఇది ఎవరికీ హాని కలిగించదు.. పోషకాలు అందిస్తుంది. బూడిద గుమ్మడి అనేది తక్కువ ఖర్చుతో కూడిన, అధిక పోషక విలువలు కలిగిన ఒక అద్భుతమైన కూరగాయని.. దాదాపు అందరూ తీసుకోవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే.. ఏమైనా అనారోగ్య సమస్యలతో బాధపడుతుంటే ఆరోగ్య నిపుణులను సంప్రదించడం మంచిది

## స్వాతంత్ర్యం వచ్చిన 80 ఏళ్లకు సిరిసిల్లలో వినిపించిన రైలు కూత.!



తెలంగాణ పత్రిక ప్రతినిధి సిరిసిల్ల

దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. ఎన్నో తరాలుగా కలగా మిగిలిపోయిన రైలు కూత, సిరిసిల్ల గడ్డపై సంతోషకరమైన రీతిలో ప్రతిధ్వనించింది. స్వాతంత్ర్యం వచ్చి ఎనభై ఏండ్లు కావస్తున్న వేళ, సిరిసిల్ల ప్రజల చిరకాల స్వప్నం సాకారమయ్యే చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది.దకొత్తపల్లి--మనోహరాబాద్ కొత్త రైల్వే లైన్ ప్రాజెక్ట్‌లో భాగంగా సిరిసిల్ల నుంచి బస్వాపూర్ మధ్య రైల్వే ట్రాక్‌పై అధికారులు నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతమైంది. ట్రాక్‌పై పరుగుపెట్టిన రైలు ఇంజిన్ శబ్దం, స్థానిక ప్రజల గుండెల్లో ఆనంద తరగలను లేపింది. బతుకమ్మ చీరలతో, అంబరాన్ని తాకే నేతన్నల కష్టాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న సిరిసిల్ల ప్రాంతం, ఇప్పుడు రైల్వే మ్యాప్‌లోనూ తన స్థానాన్ని సుస్థిరం చేసుకునే దిగంతాల వైపు అడుగులు వేస్తోంది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఈ మైలురాయిని చేరుకోవడం వెనుక ఎంతో మంది కృషి, పట్టుదల ఉన్నాయి. ముఖ్యంగా, ఈ రైల్వే ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించడంలో, నిధులు సాధించడంలో, పనులు వేగవంతం చేయడంలో గత ప్రభుత్వంలో మంత్రిగా కేటీఆర్ చేసిన కృషిని సిరిసిల్ల ప్రజలు ప్రత్యేకంగా గుర్తుచేసుకుంటున్నారు. నాటి ప్రణాళికలు, పట్టుదల నేడు కార్యరూపం దాల్చడంతో ప్రజల నుంచి కేటీఆర్‌పై ప్రశంసల జల్లు కురుస్తోంది. "మా ప్రాంతం అభివృద్ధి చెందాలని, మాకూ రైలు రావాలని ఎన్నో ఏళ్లుగా కన్నాం... నేడు ఆ కల నిజమవడం మాకెంతో సంతోషాన్నిచ్చింది" అంటూ స్థానిక ప్రజలు, నేతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ట్రయల్ రన్ విజయవంతం కావడంతో త్వరలోనే పూర్తిస్థాయిలో రైళ్లు అందుబాటులోకి వస్తాయని, ఇది సిరిసిల్ల పారిశ్రామిక, వ్యాపార రంగాలకు మరింత ఊపునిస్తుందని అంతా భావిస్తున్నారు. ఎర్రటి ఎండలో, వడగాల్పుల్లోనూ తమ కష్టాన్ని నమ్ముకుని బతికే సిరిసిల్ల ప్రజల జీవితాల్లో ఈ రైలు కూత ఒక కొత్త వెలుగును, ప్రగతి మార్గాన్ని తీసుకొచ్చిందనడంలో ఎలాంటి సందేహం లేదు.



## ఉద్యమం లో మహిళలము భాగస్వామ్యం అవుతాము

**-దీక్ష లో అంగన్వాడి మహిళలు**

తెలంగాణ పత్రిక ఆగస్టు 30,సూర్యాపేట:.



బుల్లెట్ ట్రైన్ సాధన సమితి అఖిలపక్ష పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో 17వ రోజు అంగన్వాడి మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రాష్ట్రాల రాజధానుల మధ్యలో ఉన్న సూర్యాపేట పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా రైలు మార్గాన్ని సాధించుకోలేకపోతునా మన్నారు.కేంద్రం మంజూరు చేసిన బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట మీదుగా ఇచ్చినట్టే ఇచ్చి పక్కదోవ పట్టిస్తున్న పాలకుల పై జమలు చేసి బుల్లెట్ అని తగ్గించుకుంటామని ప్రత్యేక చేశారు.ఈ దీక్షలో భాస్కరమ్మ, వసంత, ఏకలక్ష్మి సంతోషకుమారి, వెలుగు వనిత, పాల్గొన్నారు.ఈ దీక్ష కు బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్ష పోరాట కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ ఆరుట్ల జానకి రెడ్డి, రమణాచారి, ధర్మార్జున్,డేవిడ్ కుమార్, సి ఐ టి యు నాయకులు కోటగిరి వెంకట నారాయణ,నెమ్మాది వెంకటేశ్వర్లు,మట్టిపెల్లి సైదులు, జీడి బిక్షం, నవిలే ఉపేందర్,విద్యా సాగర్ రావు, నారబోయిన వెంకట్ యాదవ్, యాదయ్య,సట్టు నాగయ్య లు సంఘీభావం తెలిపారు.

## డీఎస్పీ ‘ఎల్లమ్మ’లో హీరోయిన్ ఫిక్స్ యంగ్ బ్యూటీకి జాక్‌పాట్!

‘బలగం’ చిత్రంతో జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న దర్శకుడు వేణు ఎల్దండి తన తదుపరి ప్రాజెక్ట్ ‘ఎల్లమ్మ’ను ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రం ద్వారా కథానాయకుడిగా పరిచయం అవుతుండటంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రంలో హీరోయిన్ ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. ‘మ్యాడ్’, ‘8 వసంతాలు’ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ బ్యూటీ అనంతిక సనిల్‌కుమార్‌ను కథానాయికగా ఖరారు చేసినట్లు సమాచారం. ఈ పాత్ర కోసం చిత్ర బృందం సాయిపల్లవి, కీర్తి సురేష్, మృణాల్ ఠాకూర్ వంటి పలువురు ప్రముఖ హీరోయిన్ల పేర్లను పరిశీలించింది. అయితే, చివరికి అనంతికతో ప్రత్యేకంగా లుక్ టెస్ట్, ఫోటోషూట్ నిర్వహించారు. ఆమె నటన, లుక్స్‌పై దర్శకుడు వేణు, నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ పూర్తి సంతృప్తి వ్యక్తం చేయడంతో ఆమెనే ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. దీనిపై శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నుంచి త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది. ఈ చిత్రంలో దేవిశ్రీ ప్రసాద్ ‘పర్షి’ అనే డప్పు కళాకారుడి పాత్రలో కనిపించనున్నారు. ‘బలగం’ తరహాలోనే ఈ సినిమా కూడా గ్రామీణ సంస్కృతి, మానవ సంబంధాల పునాదులపై రూపుదిద్దుకుంటోంది. గ్రామ దేవత ఎల్లమ్మను నమ్ముకుని, తరతరాలుగా జానపద కళలతో జీవనం సాగించే కళాకారుల జీవితమే ఈ చిత్ర కథాంశం. సమాజంలో కళాకారులు ఎదుర్కొనే వివక్ష, అవమానాలను అధిగమించి తమ ఆత్మగౌరవాన్ని ఎలా నిలబెట్టుకున్నారనే సంఘర్షణను దర్శకుడు వేణు అత్యంత సహజంగా, భావోద్వేగభరితంగా చూపించనున్నారు. ఒకవైపు కథానాయకుడిగా నటిస్తూనే, మరోవైపు ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ స్వయంగా సంగీతం అందిస్తుండటం విశేషం. గ్రామీణ వాతావరణం, జానపద కళల నేపథ్యంతో వస్తున్న ‘ఎల్లమ్మ’ చిత్రం, ప్రేక్షకులకు మరో గొప్ప అనుభూతిని ఇస్తుందని చిత్ర వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.



## నెట్‌ఫ్లిక్స్‌లోకి ‘కొరియన్ కనకరాజు’-స్ట్రీమింగ్ డేట్ ఇదే!

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం ‘కొరియన్ కనకరాజు’ ఇప్పుడు డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. థియేటర్లలో మంచి విజయం సాధించిన ఈ హారర్ కామెడీ సినిమా ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. సెప్టెంబర్ 4 నుంచి ఈ చిత్రం తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో అందుబాటులో ఉంటుందని చిత్ర బృందం ప్రకటించింది. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటించింది. ఆగస్టు 7న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా, ప్రేక్షకులనుంచి మంచి స్పందన రాబట్టుకుంది. ఇప్పుడు థియేటర్లలో విడుదలైన సుమారు నాలుగు వారాలకే ఈ సినిమా ఓటీటీలోకి వస్తుండటం గమనార్హం. సినిమా డిజిటల్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ భారీ ధరకు కొనుగోలు చేసింది.ఇక కథ విషయానికి వస్తే, అనంతపురంకు చెందిన కనకరాజు (వరుణ్ తేజ్) చెక్కభజనలు చేస్తూ జీవనం సాగిస్తుంటాడు. ముక్కుసూటి మనస్తత్వం, కోపం ఎక్కువ. కొరియా వెళ్లాలనే కలతో ఉన్న చైత్ర (రితికా నాయక్) అనే యువతితో ప్రేమలో పడతాడు. ఈ క్రమంలో కొరియా నుంచి వచ్చిన ఒక వస్తువు ద్వారా ఓ విచిత్రమైన ఆత్మ కనకరాజు శరీరంలోకి ప్రవేశిస్తుంది. దీంతో అతని ప్రవర్తనలో అనూహ్య మార్పులు వస్తాయి. ఈ సమస్య నుంచి బయటపడటానికి స్నేహితులతో కలిసి కొరియాకు వెళతాడు. అసలు ఆ ఆత్మ ఎవరు? కనకరాజును ఎందుకు ఆవహించింది? చివరికి అతను తన ప్రేమను గెలిపించుకున్నాడా? అనే అంశాలతో ఈ సినిమా వినోదాత్మకంగా సాగుతుంది. థియేటర్లలో ఈ హారర్ కామెడీని చూడలేక పోయిన ప్రేక్షకులు ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్‌లో చూసి ఎంజాయ్ చేయవచ్చు.




## విదేశాంగ శాఖ చూసిన సినిమా- ‘సీక్రెట్ సోల్జర్’ ట్రైలర్ రిలీజ్






నిహాల్ కోదాటి కథానాయకుడిగా నటిస్తున్న స్పై యాక్షన్ డ్రామా ‘సీక్రెట్ సోల్జర్’. అక్కి విశ్వనాథ్ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాను సెప్టెంబర్ 18న థియేటర్లలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో హీరో నిహాల్ కోదాటి ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించాడు. ఈ ఏడాది విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిశీలనకు వెళ్లిన కేవలం మూడు భారతీయ చిత్రాల్లో ‘సీక్రెట్ సోల్జర్’ ఒకటని ఆయన తెలిపాడు. సల్మాన్‌ఖాన్ నటించిన ‘మాతృభూమి’, ‘ధురంధర్’ మిగిలిన రెండు చిత్రాలని పేర్కొన్నాడు. ఈ సినిమా దాదాపు ఎనిమిది నెలల పాటు సెన్సార్ బోర్డు పరిశీలనలో ఉందని, అక్కడ అందరినీ మెప్పించిన తర్వాతే ఇప్పుడు విడుదలకు సిద్ధమైందని రచయిత, దర్శకుడు బీవీఎస్ రవి తెలిపారు. ట్రైలర్ చూస్తుంటే చిత్రబృందం పడిన కష్టం స్పష్టంగా కనిపిస్తోందని, ఇదే నాణ్యతను సినిమాలోనూ కొనసాగిస్తే విజయం ఖాయమని ముఖ్య అతిథిగా హాజరైన దర్శకుడు శైలేష్ కొలను ఆకాంక్షించాడు. ఈ చిత్రంలో యాక్షన్‌తో పాటు బలమైన భావోద్వేగాలు ఉన్నాయని, అవే సినిమాను నిలబెడతాయని నటుడు సూర్య శ్రీనివాస్ తెలిపాడు. ప్రతి ఒక్కరూ గర్వపడేలా ఈ సినిమాను సాంకేతికంగా ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దామని దర్శకుడు విశ్వనాథ్ ధీమా వ్యక్తం చేశాడు. ఈ చిత్రంలో సూర్య శ్రీనివాస్, హర్షిత, శ్రీషా, కమల్ కామరాజు, శ్రీనివాస్ వడ్లమాని తదితరులు కీలక పాత్రలు పోషించారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143